

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 2-5-2025 పేజీలు: 18

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




## రియల్ ధమాల్

- విశాఖలో స్థిరాస్తి రంగం నేలచూపులు
- భారీగా తగ్గిన భూముల క్రయ విక్రయాలు
- భూముల ధరలు రెట్టింపు చేసినా పెరగని రిజిస్ట్రేషన్ల ఆదాయం
- 2023-24లో రూ.1060.03 కోట్లు
- 2024-25లో రూ.1047.74 కోట్లు రాక

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

**విశాఖలో స్థిరాస్తి రంగం నేల చూపులు చూస్తోంది. ప్రభుత్వం మారినప్పటికీ.. రియల్ ఎస్టేట్ పుంజుకోలేదు. భూముల క్రయ, విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఫలితంగా రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం కూడా పడిపోయింది. భూముల విలువలు రెట్టింపు చేసినప్పటికీ.. ఆదాయంలో వృద్ధి నమోదు కాకపోవడం గమనార్హం. ప్రభుత్వ మిచ్చిన లక్ష్యంలో కేవలం 68 శాతం మాత్రమే రిజిస్ట్రేషన్ల ద్వారా ఆదాయం సమకూరింది. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే.. ఈ ఏడాది రూ.12.29 కోట్లు తక్కువగా రావడం గమనార్హం.**

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తామని ప్రకటించడంతో విశాఖలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. శివారు ప్రాంతాల్లో సైతం భూములకు డిమాండ్ పెరిగింది. దీంతో కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. విశాఖలో బహుళ అంతస్తుల గేటెడ్ హౌసింగ్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పరిస్థితి మారిపోయింది. మళ్లీ అమరావతి అభివృద్ధిపైనే దృష్టి పెట్టింది. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా అయ్యే అవకాశం లేదు. ఆ ప్రభావం విశాఖ రియల్ ఎస్టేట్ రంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. రాజధానిగా పేరుతో అమాంతం పెరిగిన ధరలు ఇప్పటికీ తగ్గుముఖం పట్టలేదు. దీంతో భూముల క్రయ విక్రయాలకు ప్రజలు ఆసక్తి చూపించడం లేదు. ప్రస్తుతమున్న గేటెడ్ కమ్యూనిటీ (తరువాయి 2వ పేజీలో)

## శ్రమ జీవులే దేశాభివృద్ధికి వెన్నెముక

### వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**పోలాకి, మే 1, మేజర్ న్యూస్:** మాజీ ఉపముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణదాస్, మాట్లాడుతూ,శ్రమ జీవులే దేశాభివృద్ధికి వెన్నెముక అని అన్నారు. దేశ ఆర్థిక, పారిశ్రామిక, మౌలిక నిర్మాణ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అపారమైనదన్నారు . వారి నిస్వార్థ శ్రమే భారత ప్రగతికి పునాది అని కొనియాడారు. కార్మికుల హక్కులను రక్షిస్తూ, శ్రమకు గౌరవం కల్పించాలన్నదే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డిని నినాదం అన్నారు. కార్మిక సంక్షేమమే శ్రామిక శక్తికి నిజమైన గౌరవం అని అన్నారు.

## సింహాచలం దుర్ఘటనపై దర్యాప్తు షురూ



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

విశాఖలోని సింహాచలం అప్పన్న సన్నిధిలో చందనోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనపై దర్యాప్తు మొదలైంది. ప్రభుత్వం నియమించిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం సింహగిరికి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని కమిటీకి ఆదేశించింది. ఆనంద నిలయంలో విచారణ కొనసాగుతోంది. దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖంత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌తో పాటు పలువురు అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం జరిగిన తీరు అక్కడున్న శిథిలాలను క్షుణంగా పరిశీలించారు. అనంతరం విచారణ మొదలు పెట్టారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకంలో భాగంగా నిర్మాణం బాధ్యత తీసుకున్న పర్యాటశాఖ ఇంజనీరింగ్ అధికారులు సింహాచలం దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. ఈ నిర్మాణం స్కీమ్ పరిధిలో ఉందాలేదా అన్న అంశం ఈ ఘటనలో కీలక పాత్రపోషించనుంది. ఈ నిర్మాణం అధికారికంగా వేసిందా..? అలా అయితే ఇందుకు సంబంధించి లిఖిత పూర్వక ఆదేశాలున్నాయా? అన్న ప్రశ్నలకు కూడా సమాధానాలు రావలసి ఉంది. నిర్మాణం నాణ్యత అంశం పై కూడా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టనున్నారు.

## ఇవి ప్రభుత్వ హత్యలే

### ఎమ్మెల్సీ బొత్స



(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

సింహాచలంలో బుధవారం గోడ కూలి భక్తులు మృతి చెందడం బాధాకరమని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్య నారాయణ అన్నారు. గురువారం సింహగిరికి వచ్చి దుర్ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. కూలి పోయిన గోడ నాణ్యతను బొత్స ప్రశ్నించారు. జరిగిన ఘటన పూర్తిగా ప్రభుత్వ హత్యగా పరిగణించాలని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, కూటమి నేతలు నిర్లక్ష్యానికి అమాయకులు బలయ్యారన్నారు.

## నిర్మాణంలో లోపాలు బట్టబయలు



(విశాఖపట్నం/మేజర్ న్యూస్)

వాస్తవానికి సింహాచలం శ్రీవరహా నృసింహాస్వామి వారి దేవస్థానం అభివృద్ధికి గాను కేంద్ర ప్రభుత్వం సుమారు 54 కోట్ల రూపాయలు కేటాయించింది. వాటిని టెండర్లకు పిలిచి కాంట్రాక్టుకు అప్పగింది. ఆ నిధుల్లో భాగంగానే చందనోత్సవంలో కూలిపోయిన గోడను కొద్ది రోజుల క్రితం నిర్మించారు. ఈ నిర్మాణానికి సంబందించి రెండు ప్రభుత్వ శాఖల పర్యవేక్షిస్తున్నాయి. గోడ నిర్మాణ ప్రణాళిక, పరీక్షలు, ఎంబుక్ రికార్డు వంటి అంశాలన్నీ పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారుల పరిధిలో ఉంది. అయితే నిర్మాణం దేవాదాయ శాఖ పరిధిలో కాబట్టి నిర్మాణంపై పర్యవేక్షణ బాధ్యత సింహాచలం శ్రీ వరహా నృసింహస్వామి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులపై ఉంది. రెండు శాఖలో ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణలో నిర్మింతమైన ఈ గోడ.. నిర్మించిన కొద్ది రోజులకే చిన్నపాటి గాలికి పేకమేడలా కుప్పకూలి పోయింది. ఎనిమిది మంది భక్తుల జీవితాలు చిదిమేసింది.. పలువురు భక్తులను క్షతగాత్రులను చేసి ఆసుపత్రి పాలు చేసింది.

### తిసభ్య కమిటీ నిగ్గు తేల్చాల్సిన అంశాలు ఇవీ.. ?

ఈ ప్రమాద ఘటనపై త్రిసభ్య కమిటీ క్షణ్ణంగా పరిశీలించాల్సి ఉంది.. ఈ ప్రమాదానికి గల కారణాలు, మూలకారకులు ఎవరు అనేదానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. ఆయా అనుమా నాలను నిగ్గుతేల్చాల్సిన బాధ్యత తిసభ్య కమిటీపై ఉంది.. అసలు ఈ గోడ నిర్మాణానికి ప్రణాళిక అంచ నాలను ఇంజనీరింగ్ అధికారులు సక్రమంగా వేశారా లేదా అనే అంశం ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఎం దుకంటే ప్రస్తుతం కూలిన గోడ నిర్మించిన ప్రదేశంలో మట్టి పరీక్ష చేయించిన అనంతరం నిర్మాణానికి అంచనా (ఎస్టిమేషన్స్) వేయాల్సి ఉంటుంది. నిర్మాణ అంచనాలు వేసే ముందు ఇంజనీరింగ్ అధికారులు మట్టి పరీక్షలు చేశారా లేదా అనే సందేహాలు ఉన్నాయి.. గోడ నిర్మించిన ప్రదేశంలో మట్టి పరిస్థితి నిర్ధారణ పరీక్షలు అధికారులు ఎప్పుడు చేయించారో కమిటీ పరిశీలిం చాల్సివుంది. అలాగే కొండపై నుంచి వర్షం నీరు ఈ గోడకు అనుకుని వెళ్ళనున్న నేపథ్యంలో గోడకు అనుకుని మట్టి కోతకు గురయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మట్టి కోతకు (తరువాయి 2వ పేజీలో)

# ప్రాథమిక విద్య బాల్యం పాఠశాలలు పునాది కావాలి: మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 1, మేజర్ న్యూస్:** ప్రాథమిక విద్యకు జీవీఎంసీ బాల్యం పాఠశాలలు పునాది కావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జి.వి.యం.సి. ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబరు లో బాల్యం విద్యా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న బాల్యం ఆధ్యాపకులు, బాల్యం సూపర్ వైజర్ల తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, 2025 - 26 విద్యా సంవత్సరంనకు సంబంధించి జీవీఎంసీ బాల్యం విద్యా కేంద్రాలలో నమోదుశాతాన్ని పెంచేలా ఈ వేసవి సెలవులలో ప్రణాళికలను చేపట్టాలని ఆదేశించారు. బాల్యం విద్యా కేంద్రాలలో ఉన్నతమయిన పూర్వ ప్రాథమిక విద్య అందిస్తూ తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి తరగతి లో పిల్లలను చేర్పించేలా విద్యార్థినీ,విద్యార్థులను సంసిద్ధం చేయాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 3 నుంచి 5 సంవత్సరాల విద్యార్థులకు ఉత్తమమయిన మరియు ఆకర్షితమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించే విధంగా బాల్యం విద్యా కేంద్రాలు పని చేయాలన్నారు. అలాగే పిల్లలు బాల్యం కేంద్రం లో చేర్పించేందుకు ప్రభుత్వం వారికి కల్పించిన మౌళిక సదుపాయాలు తల్లిదండ్రులకు వివరిస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు. బాల్యం విద్యార్థినీ విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే విధంగా విద్యను బోధించాలని బాల్యం విద్యా కేంద్రాల యొక్క పని తీరు ప్రైవేటు కాన్వెంట్ల కంటే మెరుగుగా ఉండాలని, బాల్యం కేంద్రాలను స్వయంగా సందర్శన చేస్తానని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల్యం విద్యా కేంద్రాలలో నమోదు శాతం పెంచేందుకు గాను, బాల్యం విద్యా కేంద్రాలలో ఉచితంగా అందించే విద్య మరియు ఇతర సౌకర్యాల వివరములతో కూడిన “కరపత్రం” ను ఆవిష్కరించి, సంబందిత రికార్డులను సిబ్బందికి మేయర్ అందించారు. ఈ కార్యక్రమంలో జి.వి.యం.సి. అదనపు కమీషనర్ ఎస్.ఎస్. వర్మ, బాల్యం విద్యా పథకం ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, బాల్యం విద్యా కేంద్రాలలో పనిచేసే బాల్యం అధ్యాపకులు, మరియు బాల్యం సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

# విశాఖ ఎంపీని కలిసిన మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 1, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం .శ్రీ భరత్ ను పార్లమెంట్ సభ్యులు క్యాంపు కార్యాలయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు గురువారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి విశాఖ నగర అభివృద్ధి కై జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు విశాఖ నగర అభివృద్ధికి , నగర సుందరీకరణకు జీవీఎంసీకి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇస్తూ నగర మేయర్ గా ఆదర్శ పూరితమైన పరిపాలనను జీవీఎంసీ ద్వారా ఈ విశాఖ నగరానికి అందించాలని కోరుతూ మేయర్ ను పార్లమెంట్ సభ్యులు అభినందించారు.

(మొదటి పేజీ తరువాయి)

# రియల్ ధమాల్

హౌసింగ్ ప్రాజెక్టుల్లో సైతం వందల ఫ్లాట్లు కొనుగోలు కాకుండా మిగిలి ఉన్నాయి. దీంతో పలు నిర్మాణ సంస్థలు చదరపు అడుగు ధరను తగ్గించడంతో పాటు మరికొన్ని ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. అయినప్పటికీ.. ఆశించిన స్థాయిలో స్థిరాస్తి రంగంలో పురోగతి కనిపించడం లేదు.

జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం పెరగకపోగా.. గత ఏడాది కంటే తక్కువ సమకూరింది. ప్రభుత్వ లక్ష్యానికి కనీసం 75 శాతానికి కూడా చేరుకోలేకపోయింది. 2023%-%2024 ఆర్థిక సంవత్సరంలో అప్పటి వైసీపీ ప్రభుత్వం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖకు రూ.1000 కోట్లు లక్ష్యాన్ని నిర్ధేశించింది. ఆ ఏడాది లక్ష్యానికి మించి రూ.1060.03 కోట్లు ఆర్జించింది. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో రూ.1526 కోట్లు లక్ష్యంగా ఇచ్చింది. అయితే ఈ ఏడాది జనవరి 31వ తేదీ వరకు జిల్లాలో ఉన్న 9 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జనవరి నెలాఖరు నాటికి రూ.716.59 కోట్లు మాత్రమే ఆదాయం వచ్చింది. రిజిస్ట్రేషన్ శాఖ నుంచి ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడంతో భూముల విలువలను రెట్టింపు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూములు విలువను గరిష్టంగా 50 నుంచి 100 శాతం పెంచింది. దీంతో జనవరి 30, 31 తేదీల్లోనే 1,534 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ ద్వారా రూ.35.6 కోట్లు ఆదాయం వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి(మార్చి 31వ తేదీ) మొత్తంగా 1047.74 కోట్లు(68.63 శాతం) మాత్రమే సమకూరింది. దీని ప్రకారం లక్ష్యానికి రూ.478.26 కోట్లు దూరంలో ఉండిపోయింది.

| ఎస్ఆర్ఓ | **2023-24 రూ.కోట్లు)** | **2024-25 (రూ.కోట్లు)** |
|---|---|---|
| భీమిలి | 68.38 | 56.07 |
| విశాఖ(ఆర్ఓ) | 252.31 | 262.09 |
| గాజువాక | 112.93 | 90.61 |
| గోపాలపట్నం | 57.16 | 50.91 |
| ద్వారకానగర్ | 109.14 | 111.80 |
| మధురవాడ | 237.89 | 249.87 |
| ఆనందపురం | 58.78 | 62.75 |
| పెదగంట్యాడ | 90.07 | 87.33 |
| పెందుర్తి | 73.37 | 76.30 |
| **మొత్తం** | **1060.03** | **1047.74** |

# నిర్మాణంలో లోపాలు బట్టబయలు

గుర్తైననూ.. తట్టుకునేలా ఎంతలోతుగా, ఎంతదృఢంగా పునాధి ఏర్పాటు చేయాలి అనే అంశాన్ని నిర్మాణ అంచనాలో ఇంజనీరింగ్ అధికారులు నిర్ధారించినది లేనిది త్రిసభ్య కమిటీ పరిశీలించాల్సి ఉంది. అలాగే ఈ నిర్మానానికి సంభంధించి కాంట్రాక్టర్‌కు కుదిరన ఒప్పందం ప్రకారం బేస్మెంట్ నిర్మించినది లేనిది తెలియాల్సి ఉంది. ఏందుకంటే ఇక్కడ వాతావరణ పరిస్థితులకు తగిన విధంగా బేస్మెంట్ లేకపోవడం కూడా ఈ గోడ కుప్పకూలిందని తెలుస్తుంది. ఈ తప్పు ప్రాథమిక స్థాయి నుంచే ఇంజనీరింగ్ అధికారుల వద్ద జరిగిదా..? లేదా కాంట్రాక్టర్ వద్ద జరిగిందా నిగ్గుతేల్చాల్సి ఉంది. ఈ గోడ నిర్మాణం కాంట్రాక్టర్ చేసినప్పటికీ పర్యవేక్షణ, పరిశీలన భాధ్యతలు దేవాదాయ , పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులపై ఉంది. అయితే గోడ నిర్మించేటప్పుడు కాంట్రాక్టర్ వాడుతున్న ఇసుక, సిమ్మెంట్, ఇటుక, చివరికి నీరు కూడా ఇంజనీరింగ్ అధికారులు పరీక్షించాలి. ఆ దిశగా ఇంజనీరరింగ్ అధికారులు గోడ నిర్మాణ సమయంలో పరీక్షించినది లేదని తేలాల్సిఉంది. ఒకవేళ పరీక్షిస్తే ఎప్పుడు ఏ ఇంజనీరింగ్ అధికారి పరిశీలించి నాణ్యతా లోపమైన ఈ కట్టడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారో కమిటీ విచారించాల్సి ఉంది. అలాగే కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం నిర్మాణం చేయకపోయినా.. నిర్మాణానికి వాడే ముడిసరుకుల్లో నాణ్యత లేకపోయినా.. వెంటనే నిర్మాణం నిలిపివేస్తూ సదరు కాంట్రాక్టర్‌కు ఇంజనీరింగ్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేయాలి. ఆ దిశగా ఎందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోలేదు..? కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులకు లోపాయకార ఒప్పందం కారణంగా అధికారలు ఈ డోల్ల నిర్మాణానికి ప్రోత్సహించారా .. అనే అంశంపై కూడా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

## కీలకంగా మారనున్న ఎంబుక్ రికార్డు..

ఈ గోడ నిర్మాణంకు సంభందించి ఇంజనీరింగ్ అధికారులు మెజర్మెంట్ బుక్ లో ఏమి రికార్డు చేసారన్నది కీలకంగా మారనుంది. నిర్మాణం అనంతరం ఇంజనీరింగ్ అధికారులు ఎంబుక్ రికార్డు చేస్తారు. ఈ ఎంబుక్‌లో సంభందిత ఇంజనీరింగ్ శాఖ ఏఇ, డీఇఇ, ఇఇలు సంతకాలు చేసిన అనంతరం కాంట్రాక్టర్‌కు బిల్లు మంజూరు అవుతుంది. అయితే కొంతమంది అవినీతి అధికారులు కాంట్రాక్టర్‌కు లబ్ది చేకూరేలా ఎం బుక్ రికార్డు చేస్తుంటారు. భయటకు కనిపించని, భూమిలోపల కట్టడాల్లో కాంట్రాక్టర్‌కు లాభం వచ్చేలా వ్యవహారిస్తుంటారు. అయితే ఈ గోడ నిర్మాణానికి సంభందించి పునాధి ఎంత మేర కాంట్రాక్టర్ వేసాడని ఎంబుక్‌లో ఇంజనీరింగ్ అధికారులు రికార్డు పరిశీలించాల్సి ఉంది. అలాగే ఐరెన్, సిమ్మెంట్ ఎంతమేర వేశారని రికార్డు చేసినది చూడాల్సి ఉంది. ఎంబుక్ రికార్డు అయిన అంశాలకు, వాస్తవానికి తేడాను కూడా త్రిసభ్య కమిటీ పరిశీలిస్తే ఇంతమంది ప్రాణాలు పొట్టనపెట్టుకున్న గోడ నిర్మాణంలో అవినీతి రహస్యాలు భయటకు వస్తాయి.

# 20 ఏళ్ల తర్వాత రోడ్డు కలను నెరవేర్చిన ఎమ్మెల్యే జయక్రిష్ణ

## రూ.1.44 లక్షలతో సంధిగూడకు రోడ్డు



**సీతంపేట మే 1 మేజర్ న్యూస్:** సీతంపేట ఏజెన్సీ మండలం తుంబకొండ గ్రామపంచాయతీ లో తుంబకొండ నుండి సందిగూడ వరకు పంచాయతీ రాజ్ శాఖ (పి ఎన్ జన్మాన్)పథకంలో 1.44 లక్షల నిధులతో 1.4 కిమీ దూరం రోడ్డుకు పాలకొండ కూటమి ఎమ్మెల్యే నిమ్మక జయ క్రిష్ణ గురువారం శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వాలు మారుమూల గిరిజన గ్రామాలకు మౌలిక వసతులు కల్పించలేదని జయకృష్ణ ఏద్దే వాచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిజన గ్రామాలు పై ప్రత్యేక శ్రద్ద చూపెడుతుందాన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, సీతంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యకుడు సవరతోట మోఖలింగం, సీతంపేట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మండంగి విశ్వనాధం గారు, ఇమరక ప్రసాద్ గారు,చంద్రశేఖర్,మల్లయ్య,ప్రకాశం, డి ఈ రాధారాణి ఎంపిడీ ఓకృష్ణారావు ఏ ఎం సి ఛైర్మన్ సంధ్యా రాణి మరియు సీతంపేట మండల కూటమి వివిధ హొదాలో నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గున్నారు.

# పింఛన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

## ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**పూసపాటిరేగ, మే 1, మేజర్ న్యూస్ :** ప్రతి నెల పేదలకు అందించే పింఛన్ల కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురం మండలంలోని ముంజేరులో అందజేసే ఎన్టీఆర్ పింఛన్ల భరోసా కార్యక్రమానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పాల్గొని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అధికారులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఫీచర్లను అందజేశారు. లోకం నాగమాధురి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రతినెల 1 న ఉదయం నుంచే పింఛన్దారులకు పింఛన్ల పంపిణీ చేసే కార్యక్రమం ప్రహసనంగా జరుగుతోందన్నారు. సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్లి పింఛన్లను పారదర్శకంగా అందించడం జరుగుతోందన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం తొలి రోజులోనే శత శాతం పూర్తి చేసే విధంగా అధికారులు చొరవ తీసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు




## ఎలమంచిలి నియోజకవర్గం వైసీపీ యూత్ అధ్యక్షులుగా నియమితులైన సియాద్రి బుజ్జి



అచ్చుతాపురం మే 1 మేజర్ న్యూస్.. అచ్చుతాపురం మండలం చీమలపల్లి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ బుజ్జును ఎలమంచిలి నియోజకవర్గ వైసిపి యూత్ అధ్యక్షులుగా నియమించినట్టు మండల పార్టీ అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు బుజ్జికి మండల నాయకులు శుభాకాంక్షలు చెలియా చేశారు ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గంలో వైసిపి పార్టీని బలపరిచే విధంగా కష్టపడి పని చేస్తానని తెలియజేశారు

## మేడే స్ఫూర్తితో వాడవాడాలా జండా ఆవిష్కరణలు లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలి, సిఐటియు




అచ్చుతాపురం మే 1 మేజర్ న్యూస్.. ఎనిమిది గంటల పని దినం సాధించిన మేడే సందర్భంగా పూడిమడక తిమ్మరాజుపేట, హరిపాలెం, దుప్పుతురు, కుమార్ పురం, దోసూరు, బార్కు , ఏషియన్ పెయింట్, దొరయ్య పాలెం, నెరోలాక్, రుసూల్ ,లారస్ అచ్చుతాపురం జంక్షన్ నాలుగు ప్రాంతాల్లో జండా ఆవిష్కరణలు చేయడం జరిగింది. అనంతరం ర్యాలీ నిర్వహించడం శ్రీ యువశక్తి ఆటో యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం స్థానిక సీఐ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము మండల కన్వీనర్ కె సోము నాయుడు ఆటో యూనియన్ నాయకులు కరి నాయుడు కట్ట రాజు రెడ్డి సన్నిబాబు బానిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాజన్న అప్పలనాయుడు చిల్లర వార్తల సంఘం నాయకులు నిమ్మడ చిన్నారావు ఎస్సీ జెడ్ కార్మికులు ముట్ట ఆటో భవన నిర్మాణం కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఎల్లపు సేవలు అమోఘం



మునగపాక మే 2 మేజర్ న్యూస్ మండలంలో నాగులపల్లి గ్రామంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లపు వెంకట సూర్యనారాయణ 23వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు, వీరి కుమారుడు, మాజీ సర్పంచ్ ఎల్లపు భాస్కర్ అధ్యక్షతన జరిగిన వేడుకలలో పిఎసిఎస్ చైర్మన్ మల్ల ఉమామహేశ్వరరావు, ప్రముఖ సైంటిస్ట్ చదరం శివాజీ పాల్గొని ఎల్లపు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోపరేట్ బ్యాంకు, విశాఖ డైరీ, పరవాడ బ్లాక్ కాంగ్రెస్, అధ్యక్షునిగా చేసి పలు సేవలందించారని కొనియాడారు, ఎంతోమంది రాజకీయ నాయకులను తయారుచేసి, ఘనత వై వి ఎస్ దేనిని అన్నారు, 1990లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు, గ్రామంలో ఏ సమస్య, తగువు అయినా పోలీస్ స్టేషన్కు వెళ్లకుండా గ్రామంలోనే పరిష్కరించేవారని అన్నారు, మాజీ మంత్రులు ద్రోణం రాజు, గుడివాడ గురునాధరావు, కొణతాల రామకృష్ణ, రాజకీయ సత్సంబంధాలు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోసాల గోవిందా, హై స్కూల్ కమిటీ చైర్మన్ పోలమరశెట్టి నూకలయ్య, బీమర శెట్టి భాస్కరరావు, కబడ్డీ శివా,ఎల్లప్ప వెంకట అప్పారావు, మల్లదన, అధిక సంఖ్యలో ఎల్లపు అభిమానులుపాల్గొన్నారు

## రాజవరంలో ఘనంగా బోనాల ఊరేగింపు.



పాయకరావుపేట మే,1 మేజర్ న్యూస్.

మండలంలోని రాజవరం గ్రామంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నూకాలమ్మ, కాశీ యమ్మ, వరి చిట్టమ్మ, గొల్ల మారమ్మ, గూనాలమ్మ, భూలోకమ్మ, పరదేశమ్మ, జగన్నాథ స్వామి, పోతురాజు నూతన ఆలయాల నిర్మించి, విగ్రహ ప్రతిష్టలు చేశారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. అలాగే నూతన ఆలయాల నిర్మాణం, విగ్రహ ప్రతిష్టలు పురస్కరించుకొని రాజవరం, గజపతినగరం గ్రామాలకు చెందిన మహిళలు బోనాల ఊరేగింపు నిర్వహించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.

## నేటి నుంచి దేవరాపల్లిలో యోగా శిక్షణ తరగతులు



దేవరాపల్లి, మే 1, ( మేజర్ న్యూస్) : జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మే 2 నుంచి మే 31 వరకు దేవరాపల్లి హైస్కూల్ ప్రాంగణంలో ఉచిత యోగా శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు యోగా గురువు గెడ్డం నగేష్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 6:30 నుంచి 7:30,సాయంత్రం 4:30 నుంచి 5:30 వరకు యోగా,ధ్యానం,ప్రాణాయామం వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆరోగ్యంతో పాటు, క్రీడా కారులుగా రాణిం చాలనుకునేవారు 9542293555, 9182856530 నెంబర్ లలో సంప్రదించాలన్నారు.

## జిల్లాలోఎన్టీఆర్ భరోసా పింఛన్లు 94 శాతం పంపిణీ



అనకాపల్లి ప్రతినిధి, మే 1, మేజర్ న్యూస్:

పేదల సేవలో భాగంగా పంపిణీ చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు జిల్లాలో 94 శాతం పంపిణీ పూర్తి చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ లో భాగంగా కలెక్టర్ విజయ్ కృష్ణన్ గురువారం అనకాపల్లి మండలం కోడూరు పంచాయతీ ఎస్.సి. కాలనీలో ఎన్.టి.ఆర్. భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పెన్షను డబ్బులు అందజేసారు. పెన్షను పంపిణీకి ముందుగా ముఖ్యమంత్రి వారి సందేశం లబ్దిదారులకు వినిపించారు. ఈ సంధర్బంగా జిల్లా కలెక్టరు లబ్దిదారులతో మాట్లాడుతూ ప్రతినెల పెన్షన్లు సక్రమంగా అందుతున్నాయా, ప్రభుత్వం అందిస్తున్న పెన్షను డబ్బులు పూర్తిగా అందుతున్నాయా, పెన్షను అందజేస్తున్నపుడు ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు అందుకున్నప్పుడు డబ్బులు సరిచూసుకోవాలని తెలిపారు. లబ్దిదారులు పెన్షన్లు పంపిణీ ప్రక్రియపై సంతృప్తి, సంతోషం వ్యక్తంచేసారు. అనంతరం జిల్లా కలెక్టరు అధికారులతో మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ తొలిరోజే పూర్తిచేయుటకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు అదికారి కె.శచీదేవి., మండల అభివృద్ధి అదికారి నర్సింగరావు, గ్రామ సర్పంచ్ సేనాపతి లక్ష్మీశ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం...కష్టాలను తరిమి కొడదాం..

### ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యుల ఉదారత. తోటి ల్యాబ్ టెక్నీషియన్ కుమారుడి గుండె శస్త్ర చికిత్సకు రూ.లక్ష ఆర్థిక సహాయం.



అనకాపల్లి, మే 1, మేజర్ న్యూస్: చేయి చేయి కలిపితే మన కష్టాలు దూరం చేయవచ్చు అని ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యులు నిరూపించారు. సహ ఉద్యోగి కుమారుడికి కలిగిన కొండత బాధను సైతం చేయి చేయి కలిపి తమ వంతు బాధ్యతగా మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం చేసిన అరుదైన సంఘటన అనకాపల్లి జిల్లాలో గురువారం వెలుగుచూసింది.జిల్లాలోని గొలుగొండ మండలము చీడిగుమ్మాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)లో ల్యాబ్ టెక్నీషియన్ గా వర్కు చేస్తున్న ఎస్.నవీన్ కుమార్ తన 6 నెలల బాబుకు గుండెలో 2 రంధ్రాలు వున్నాయని, ఖరీధైన ఆపరేషన్ అవసరమని, అబ్బాయి వైద్య ఖర్చుల నిమిత్తము, ఏపీ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ (రీజీ నంబర్:177/66) వారు, అనకాపల్లి జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందాగా లక్ష , జిల్లా, గొలుగొండ మండలము, చీడిగుమ్మాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,లో ల్యాబ్ టెక్నీషియన్ గా వర్కు చేస్తున్న . నవీన్ కుమారు గారి 6 నెలల బాబు కు గుండెలో వున్నాయి, ఖరీదు అయిన ఆపరేషన్ అవసరము వున్నందున, వారి అబ్బాయి వైద్య ఖర్చుల నిమిత్తము, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్వారు, అనకాపల్లి జిల్లా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందాగా ఒక లక్ష రూపాయలు విరాలలుగా సేకరించినవీన్ కుమార్ కుటుంబ సభ్యులకు గురువారం అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, రాష్ట్ర అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ తిరుపతి బాబు, రాష్ట్ర అసోసియేషన్ ట్రెజరీ ఎండి దూరని చేతుల మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె. గీతారాణి, జిల్లా కార్యదర్శి మీసాల సూర్య శంకరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ కె. శ్రీనివాసులు, ట్రెజరర్ వి.చంద్ర శేఖర్, జిల్లా ప్రెసిడెంట్ టీ. హిమా బిందు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.అప్పలరాజు, సహాయ కార్యదర్శి ఎఫ్ వెంకట సుధీర్ కుమార, ఈసీ మెంబర్ కె. మహావిష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ఆర్థిక సహాయము అందించిన ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ కూ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధన్యవాదములు తెలిపారు.

## ఏకగ్రీవంగా బాడ చీపురుపల్లి గ్రామ టిడిపి కార్యవర్గం



పరవాడ మే 1 మేజర్ న్యూస్ మండలంలో గల వాడ చీపురుపల్లి పంచాయతీ లో గ్రామ టిడిపి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ టిడిపి నాయకుల కార్యకర్తలతో మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు ఎన్నికలలో గ్రామ కమిటీ అధ్యక్షునిగా వియ్యపు ముత్యాల నాయుడు,ఉపాధ్యక్షులుగా:చీకటి ఆది నారాయణ ను మరియు ప్రధాన కార్యదర్శిగా కొమ్మోజు రాజు , కార్యదర్శిగా పేదపూడి పద్మ ను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కూండ్రపు శ్రీనివాస్రావు , మాజీ ఎంపీటీసీ లాలం ఈశ్వరరావు (%వఞ% మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు గోరుసు అప్పలరాజు ,నాయుడు మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయుకులు తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
శుక్రవారం 2 మే 2025

## వేసవి బ్యాట్మింటన్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి,మే 1: మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఉన్న బ్యాట్మింటన్ కోర్టులో మే నెల 1నుంచి 31 వరకు వెటరన్ క్రీడాకారుడు శ్రీ అపర్ణ బాబా ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమాన్ని గురువారం ఉదయం గౌరవ ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, కౌన్సిలర్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ లు సుంకరి సాయి రమేష్,బీసపు చిన్నారావు, టిడిపి నాయకులు రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



**తెర్లాం మే 1 మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయ మాసోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో గురువారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన చిత్రలేఖనం పోటీలకు న్యాయ నిర్ణేత లు గా స్థానిక డ్రాయింగ్ ఉపాధ్యాయులు డి. కామేశ్వరరావు నెమలాం క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె విష్ణు వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో 28 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీలలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిత్రలేఖనంపై దృష్టి సారించాలని ప్రకృతి అందాల పైన జీవిత సత్యాలపైన చిత్రలేఖనాలు నేర్చుకొని ఉజ్వలమైన భవిష్యత్తును పొందాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కే విష్ణు మాట్లాడుతూ విజ్ఞానం కోసం సైన్స్ పట్ల మక్కువతో పుస్తక పఠనం చేయాలని తద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా పలు రకాల పోటీలను గ్రంథాల అధికారి కృష్ణమూర్తి నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సమావేశంలో అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో వీరితోపాటు పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం ప్రారంభం



**బొబ్బిలి, మే 1 మేజర్ న్యూస్:** బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ & ఈడబ్ల్యూఎస్ సహకారంతో “ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కెకె రంగారావు (బేబినాయన) ప్రారంభించారు. ఈ మేరకు బొబ్బిలి పట్టణంలో ఉన్న పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో బొబ్బిలి అర్బన్ ప్రాంతంలో సుమారు 120-140 మంది మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి , పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 శాతం సబ్సిడీ మీద సమీకృత పశువుల దాణా



**బాడంగి,మే 1, మేజర్ న్యూస్:** మండలములోని పాడి రైతులకు 50% సబ్సిడీ మీద సమీకృత దాణా పంపిణీ చేయుటకు కేంద్ర ప్రభుత్వము మార్గదర్శకాలు సూచించింది అని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం. సతీష్ కుమార్ తెలిపారు గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భారత్ పశుధన్ యాప్ లో రైతు పేరు నమోదు అయి.పశువులకు టీకాలు వేసి వున్నవారికి అలాగే కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులకు మాత్రమే. ప్రారంభంగా ఒక్క రైతుకి ఒక్క బ్యాగ్ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది అన్నారు దీనికి గాను మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో పాడి రైతులు పేర్లు నమోదు చేసుకొని ఉండవలెను అని వీరిలో ఎస్ సి ఎస్ టి నిష్పత్తి ప ఆధారంగా రైతు సేవా కేంద్రంలో పశువుల దాణా కేటాయింపులు వుంటాయని 50 కేజీల దాణా సంచిపూర్తి ధర :-రూ 1110/- ప్రభుత్వ సబ్సిడీ పోను : - రూ 555/- రైతు చెల్లించవలసిన ధర :-రూ 555/- మాత్రమే ఉంటుంది అన్నారు దగ్గరలోని రైతు సేవా కేం ద్రంలో గాని, మీ పశు వైద్యాధికారిని సంప్రదించాలన్నారు.

## ఐసియులో ఉన్న పేషెంట్‌కు పింఛన్ అందజేత



**నెల్లిమర్ల, మే 1, మేజర్ న్యూస్:** విజయనగరంలోని జిల్లా కేంద్రాస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషెంట్ కలిశెట్టి నాగ రత్నంకు పంచాయతీ కార్యదర్శి లెంక తౌడు గురువారం పింఛన్ అందజేశారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాం గ్రామానికి చెందిన నాగరత్నం ఆరోగ్యం బాగోలేకపోవడంతో మహారాజా ఆస్పత్రిలోని ఐసియులో చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితి తెలుసుకున్న తౌడు ఆస్పత్రికి వెళ్లి, పింఛన్ మొత్తం 6వేలు అందించారు.




## దేశాభివృద్ధిలో కార్మికులే కీలకం.. ఘనంగా మే డే




**బొబ్బిలి,మే 1: మేజర్ న్యూస్:** కార్మికుడు లేకుండా దేశాభివృద్ధి లేదన్న సత్యాన్ని ప్రభుత్వాలు, పాలకులు గ్రహించాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు జె సి రాజు అన్నారు.మే డే 139 వ ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సి పి ఐ పట్టణ కార్యదర్శి మున కాల శ్రీనివాసరావు, అప్పన్న ఆధ్వర్యంలో పట్టణం లోనివివిధ కూడళ్లలో మే డే జండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఎపిటీఎఫ్ రాష్ట్ర నాయకులు జె రాజు హాజరై స్టైల్ బజార్ సెంటర్లో మే డే ,ఏ ఐ టి యు సి కార్మికుల పతాకాన్ని ఎగురవేశారు. అలాగే బజార్ కూడలిలో , మేదర బంద కూడలిలో రిక్షా కార్మికులు జండానుఎగుర వేశారు. స్టైల్ బజార్ కూడలి నుండి మేదర బంద కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్మికులు ....కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సమాన పనికి సమాన వేతనం, పని భద్రత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలు విడనాడాలని,ప్రపంచ కార్మికుల్లారా ఏకం కండి... అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మికులంతా సంఘటితమై ఉద్యమాలు,పోరాటాలు చేస్తేనే కార్మిక హక్కులు నిలుపుకోగలం అన్నారు. మే డే అనేది ప్రపంచవ్యాప్తంగా కార్మికులు చేసిన పోరాటాలు ,వారు సాధించిన విజయాలను గుర్తుకు తెచ్చుకునే రోజని అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు అనుగుణంగా ఉండే కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. కార్మికుల పని భద్రత , ఆరోగ్యం ,కార్మికుల పనిగంటలు ,కార్మికుల వేతనాలు, పై ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు.కార్మిక కోడ్స్( లేబర్ కోడ్ లు) కార్మికులకు ప్రయోజన చేసివిగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న కార్మిక చట్టాలు నిరంకుశంగా ఉన్నాయని అవి కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయనివాటిని రద్దుచేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు దేశ ఆర్థిక వ్యవస్థలో, అభివృద్ధిలో కార్మికుడే కీలకం అనే విషయాన్ని ప్రభుత్వాలు విస్మరించకూడని అన్నారు. సంఘటిత ,అసంఘటిత కార్మికులకు నష్టాన్ని చేకూర్చే నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని .కార్మికుల పట్ల ప్రభుత్వాల నిరంకుశ ధోరణి విడనాడాలన్నారు. ముప్పాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులభద్రత, హక్కుల పరిరక్షణ పక్షాన ఏ ఐ టి యు సి ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన ఉంది పోరాటాలు చేస్తున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహా రావు, సత్యన్నారాయణ, సింహాచలం, ఏఐటియుసి సభ్యులు ఏ పి టి ఎఫ్ సభ్యులు , కార్మికులు, పాల్గొన్నారు.

## కాలువలపై ఆక్రమణలు తొలగిస్తాం: తారక్‌నాథ్



**నెల్లిమర్ల, మే 1, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలో ఈ నెలాఖరు వరకు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎ తారక్ నాథ్ తెలిపారు. నగరపంచాయతీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న మురుగునీటి కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తామని చెప్పారు. అలాగే పట్టణ పరిధిలోని 267 అక్రమ కుళాయి కనెక్షన్లను తొలగిస్తామని వెల్లడించారు. అవసరమైన చోట కొత్తగా పబ్లిక్ కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 15వ తేదీ వరకూ ప్రధాన కాలువల్లో పూడికను యంత్రాల సాయంతో పూర్తి స్థాయిలో తొలగిస్తామని చెప్పారు. 16 నుంచి 30 వరకు వీధుల్లోని పారిశుధ్య కాలువలను శుభ్రం చేస్తామన్నారు. ప్రతిరోజూ పారిశుధ్య సిబ్బంది ఉదయం 5.30 గంటలకే విధులకు హాజరు కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. నగరపంచాయతీ సిబ్బందిలో కొంతమంది ప్రతి పనికి చేతివాటం చూపిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని, అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఔట్సోర్సింగ్ కార్పొరేషన్లో పనిచేస్తున్న ఇద్దరు పారిశుధ్య కార్మికులు చనిపోయారని, మరో ముగ్గురు ఉద్యోగ విరమణ చేశారని, మరో ఇద్దరు ఉద్యోగం మానేశారని చెప్పారు. కౌన్సిల్ ఆమోదంతో ఆ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారు. చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. జరజాపుపేటలో ఉన్న మున్సిపల్ షాపుల్లో ఒక దానికి బకాయిలు చెల్లించకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.




# పలాస కోర్టు కానిస్టేబుల్ నారాయణ సస్పెన్షన్.

**పోలీసు అధికారులకు,కోర్టును నమ్మించి నగదు బంగారం మాయం.**

**10 లక్షలు నగదు,6.5 తులాల బంగారం తస్కరించడం తో నారాయణపై కేసు నమోదు.**



పలాస,మే 01,మేజర్ న్యూస్.

పలాస కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కె.నారాయణరావును బుధవారం జిల్లా ఎస్ కె.వి.మహేశ్వరరెడ్డి సస్పెన్షన్ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు.గత ఎనిమిది సంంవత్సరాలుగా కోర్టు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నారాయణరావు ఉదయం నుంచి సాయంత్రం వరకు న్యాయమూర్తి సన్నిధిలోనే ఉంటూ అదే న్యాయవ్యవస్థను,తనకు అన్నం పెట్టే పోలీసు శాఖకు మాయని మచ్చ తీసుకుని వచ్చారని సర్వత్రా చర్చనీయాంశం అయింది.పోలీసు వ్యవస్థను నిర్వీర్యంచేసి ఆ శాఖ ఉన్నతాధికారులకు తప్పుదోవ పట్టించి, ఎనిమిదేళ్లుగా మోసాలు చేస్తూ కోర్టు లో ఒక దొంగలా నిలవడం సర్వత్రా ఆశ్చర్యం చెందే సంఘటన కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకోవడం విశేషం.కోర్టు కానిస్టేబుల్ నారాయణరావు కోర్డు ద్వారా కక్షిదారులకు రికవరీ ఇవ్వవలసిన పది లక్షల రూపాయల నగదు, 6.5 తులాల బంగారంను తప్పుడు సి పత్రాలతో పాలీసులకు,కోర్టుకు నమ్మించి తన సొంతానికి వాడుకోవడంతో ఆయనపై కేసు నమోదు చేశామని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ గురువారం తన కార్యాలయంలో స్థానిక విలేఖరులకు తెలిపారు. ఆయన కథనం ప్రకారం క్రైం నెంబర్ 353/23 కేసుకు సంభంధించి పది లక్షల రూపాయలు కక్షిదారుడుకు రికవరీ గా ఇవ్వాల్సి ఉండగా,వారికి ఇచ్చినట్లుగా తప్పుడు పత్రాలను తమకు చూపించి నారాయణ తన స్వంతానికి వాడుకున్నారని తెలిపారు.అదే విధంగా క్రైం నెం. 436/21, 439/21 రెండు కేసులలో ఐదు తులాల బంగారం రికవరీ గా ఇవ్వాల్సి ఉందని,అదే విధంగా క్రైం నెం 321/24లో తులంన్నర బంగారం కక్షిదారుడుకు రికవరీ ఇవ్వాల్సి ఉండగా వాళ్లకు ఇవ్వకుండా ఈ నాలుగు కేసులలో తప్పుడు సి పత్రాలను తమకు చూపించి పది లక్షల రూపాయలు నగదు, ఆరున్నర తులాల బంగారం నారాయణ స్వంతానికి వాడుకున్నారని తెలిపారు. కక్షిదారులు తమకు రికవరీ నగదు,బంగారం రావాల్సి ఉందని కోర్టును ఆశ్రయించగా,ఆయా కేసులుకు సంభంచిన నగదు,రికవరీ బంగారం తాము కోర్టు కానిస్టేబుల్ నారాయణ ద్వారా పంపించడం జరిగిందని తెలిపారు.కోర్టు ద్వారా కక్షిదారులకు ఎటువంటి రికవరీ నగదు, బంగారం అందలేదని కోర్టు వారు చెప్పడంతో దీనిపై తాము దర్యాప్తు చేయగా విస్తు పోయిన నిజాలు బయటపడ్డాయని,కోర్టు కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నారాయణ తన స్వంతానికి వాడుకున్నట్లు గుర్తించి ఆయనపై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నామని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ కావేరమ్మ అమ్మవారి ప్రతిష్ట

**-గ్రామస్తులంతా కలిసి ఆలయ మండపం నిర్మాణం**

**-ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు**



ఆమదాలవలస రూరల్, మే 1, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం రామచంద్రపురం - చెవ్వాకులపేట గ్రామాల మధ్యలో 1980వ సంవత్సరానికి ముందు కనకముడిపేట అనే గ్రామం ఉండేది. వంశధార నదిలో 1980 వ సంవత్సరంలో భారీ వరదలు రావడంతో ఆ గ్రామంలో నివసించే గ్రామస్తులందరూ వరద తాకిడికి గ్రామాన్ని అంతా ఖాళీ చేసి వేరువేరు ప్రాంతాల్లో స్థిరపడ్డారు. అక్కడ ఊరు పేరు ఉంది కానీ.. ఎటువంటి గృహాలు ఉండవు. ప్రతి గ్రామంలో ఆరాధ్య దైవంగా కొలుచుకునే అమ్మవారు( అసిరి తల్లి ) ఉంటారు. అక్కడ ప్రస్తుతం గృహాలు లేకపోయినా గ్రామం పేరుతో శ్రీ కావేరమ్మ తల్లి అమ్మవారు నిత్యం పూజలు అందుకోవడం విశేషం. రామచంద్రాపురం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఎటువంటి శుభకార్యం చేసిన ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది అక్కడ అమ్మవారికి పొట్టేలు సమర్పించి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా

ఆచారం. పూర్వీకులు సాంప్రదాయాలను ఆచరిస్తూ గ్రామస్తులంతా కలిసి ప్రతి ఏడాది అమ్మవారికి ముర్రాటుల సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. పంట పొలాల్లో అమ్మవారి పేరుతో చెట్టుకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది. వర్షాకాలం సమయంలో పూజలు చేసేందుకు గ్రామస్తులంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంగా గ్రామస్తులంతా కలిసి అమ్మవారికి మండపాన్ని నిర్మించారు. ఈ నూతన మండపాన్ని గ్రామస్తులు గురువారం ప్రత్యేక పూజలు, ముర్రాటలు సమర్పించి ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ కావేరమ్మ తల్లికి ప్రతి ఏడాది మొక్కులు చెల్లించుకుంటామని గ్రామస్తులు తెలియజేశారు. ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మండపం ఆవరణలో అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు, పరిసర ప్రాంత గ్రామస్తులు కూడా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మే డే స్ఫూర్తితో పోరాట వారసత్వం కొనసాగాలి..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్: శ్రమజీవులు ఆశాజ్యోతి మేడే వర్ధిల్లాలని, చారిత్రాత్మక అంతర్జాతీయ కార్మిక పోరాట దినోత్సవం మేడే ని యావత్ ప్రపంచం జరుపుకుంటుందని నరసన్నపేట టాక్సీ యూనియన్ గౌరవాధ్యక్షులు కొన్న శ్రీనివాస్ అన్నారు. నరసన్నపేట పట్టణంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాటాడుతూ అమరుల త్యాగాలతో మేడే దినోత్సవం ను జరుపుకుంటున్నామని, ఎనిమిది గంటల ప్రపంచ కార్మిక వర్గం ఏకతాటి పైకి వచ్చి ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదం ఆచరణలో నిజం చేసిందని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధా నాల వలన కార్మిక వర్గం నేటికీ ఇబ్బంది పడుతుందని, కార్మిక హక్కులకు రక్షణ లేకుండా చేస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొత్స సంతోష్, అరవింద్, మధు సూదన్ రావు, వెంకట రమణ, సాంబశివ, వేణు, మన్మధ, వసంత్, లోవకుమార్, ఇంద్ర, రామారావు, శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం.



పలాస,మే 01,మేజర్ న్యూస్.

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది.అంతర్జాతీయ కార్మిక పురస్కరించుకొని గురువారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మండల న్యాయాధికార సంస్థ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ద్వారా అందుబాటులో ఉన్న అసంఘటిత కార్మికుల పథకం అదేవిధంగా ఇండస్ట్రియల్ వర్కర్స్ కి మరియు పారిశ్రామిక కార్మికులకు కూడా ఉచిత న్యాయ సహాయం ఉన్నదని ఆమె తెలిపారు. అదేవిధంగా మహిళలైన వారికి ప్రసూతి బీమా సౌకర్యాలు ఉన్నాయని వారి వివరాలను లేబర్ ఆఫీస్ లో నమోదు చేయించుకున్న వారు అన్ని రకాల బీమాలకు అర్హులని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫయాజ్.అహ్మద్,వైస్ ప్రెసిడెంట్ బి.కె.ఆర్ పట్నాయక్,జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్ రాజ్,సీనియర్ న్యాయవాదులు పైల రాజరత్నం నాయుడు,వై హేమకుమార్, చంద్ర శేఖర్.తాంద్ర మురళీమోహన్,జి ప్రభాకర్,హనుమంతు సుధారాణి,చాపర దివ్య,చిట్టిబాబు, శ్రీనివాసరావు,శ్యామసుందర్ తోపాటు కోర్టు కానిస్టేబుల్స్, సూపరింటెండెంట్ కృష్ణ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీడి ఉత్పత్తి దారులు సంఘం కోశాధికారి కి అభినందనలు.

పలాస,మే 01,మేజర్ న్యూస్.పలాస జీడీ ఉత్పత్తి దారుల సంఘం పారిశ్రామికవాడ కార్యవర్గంలో ఒకరైన కోశాధికారి శాసనపురి శ్రీనివాసరావు ఇటీవల అకాల మరణంతో నూతన కోశాధికారి ఎంపిక నిమిత్తం సర్వ్య సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు .సంఘ సభ్యులు యువకుడు కొంచడ.వినయ్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా వినయ్ కు అధ్యక్ష కార్యదర్శులు మల్లా రామేశ్వరరావు, తూముల శ్రీనివాసరావు, సీనియర్ సభ్యులు తాళాసు నరసింహమూర్తి,కె.వి గోపాల్ మరియు సంఘ సభ్యులు అభినందించారు.

# కార్మిక దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే బగ్గు..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్: కార్మికుల హక్కుల కోసం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచ కార్మికులను ఏకం చేసిన ప్రపంచ పండగ దినోత్సవం మేడే అని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. జట్టు కళాసీ యూనియన్ భవనం వద్ద, భవన నిర్మాణ కార్మికుల భవనం వద్ద నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొని కార్మిక జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరసన్నపేట జట్టు కళాసి యూనియన్ రాష్ట్రస్థాయిలో ఒక సంఘటితశక్తిగా గొప్ప పేరుందని, 1982 నుంచి జట్టుకళాసి యూనియన్ సభ్యులతో, సంఘాలతో తనకు సన్నిహిత సంబంధం ఉందని, వ్యాపార వాణిజ్య రంగాలకు చెందిన వ్యక్తులతో సామరస్య భావనతో ముందుకు సాగుతూ శ్రమశక్తితో అందరికీ సేవలందిస్తున్న కార్మిక సోదరులు అందరికీ మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కార్మికుల పిల్లలు కార్మికులుగా కాకుండా మంచి చదువు చదివించే విధంగా కృషి చేయాలని, కార్మికులంతా ఆరోగ్యంగా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ బలగ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు, బైరి భాస్కరరావు, గొద్దు చిట్టిబాబు, జామి వెంకట్రావు, పీస కృష్ణ, కింజరాపు రామారావు, మైలిపల్లి త్రినాధరావు, చిట్టి సింహాచలం, మిరియాపల్లి వెంకట అప్పలనాయుడు, జట్టు కళాసి యూనియన్ గౌరవాధ్యక్షులు పుచ్చల విశ్వేశ్వరరావు, జట్టు కళాసి యూనియన్ ప్రెసిడెంట్, యూనియన్ ప్రతినిధులు,కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజాప్రతినిధులు జట్టు కళాసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సృజనను అభినందించిన చింతాడ



ఆమదాలవలస రూరల్, మే 1, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామానికి చెందిన కూటికుప్పల సృజన పదవ తరగతి ఫలితాల్లో 586 మార్కులు సాధించడంతో విద్యార్థిని ఆమదాలవలస వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ గురువారం అభినందించారు. తొగరం ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సృజన భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పట్టుదల, క్రమశిక్షణతో మెలిగితే అనుకున్న లక్ష్యాన్ని అధిరోహించగలమని తెలియజేశారు. విద్యార్థులు చదువులకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహకాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి రవికుమార్, సృజన తండ్రి కొత్తవలస ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికి కార్మికులే పునాది



**బాడంగి, మే 1, మేజర్ న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం బాడంగిలో మే డే వేడుకలు సిఐటియు ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి బాడంగి ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్స్ అధ్యక్షురాలు సిహెచ్ రమణమ్మ, సిపిఎం, సిఐటియు మండల కార్యదర్శి ఏ సురేష్ నేతృత్వంలో బాడంగి లో జెండా ఎగరవేశారు, అనంతరం కార్మిక ర్యాలీ నిర్వహించగా, "కార్మికుల ఐక్యతే శక్తి", "సమాన పనికి సమాన వేతనం", "పని భద్రత కల్పించాలి" వంటి నినాద్నా చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమైనదని, వారిని లేకుండా పురోగతిని ఊహించలేమని" అన్నారు. కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు సమర్థవంతమైన చట్టాలను అమలు చేయాలని, నిరంకుశ కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్మికుల భద్రత, ఆరోగ్యం, వేతనాలు, పని గంటల విషయంలో సానుకూల దృష్టికోణంతో ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి తో పాటు సిఐటియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానక్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి,మే 1 మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం ఐటిఐ కాలనీ దగ్గర ఉన్న ఉద్యానక్షేత్రాన్ని గురువారం ఎమ్మెల్యే ఆర్. వీ. ఎస్. కే. కే. రంగారావు (బేబీ నాయన) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యానక్షేత్రంలో అంతర్గత రోడ్లు, మౌళిక సదుపాయాలను గురించి హార్టీకల్చర్ ఆఫీసర్ ఎస్. వెంకటరత్నం ని అడిగి తెలుసుకున్నారు. అలాగే, ప్రతి ఏటా ఉపాధి హామీ పథకం కు ఎన్ని మొక్కలను మన ఉద్యానక్షేత్రం నుంచి పంపిస్తున్నారని వాకబు చేశారు. ఉద్యానక్షేత్రం అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కావాలన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలను పరిశీలించిన కార్పొరేటర్ కెల్లా



**ఆరిలోవ, మే 1, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో సిఐడి ఆఫీస్ దగ్గర గల హుదూద్ ఇళ్ల వీధి దీపాల సమస్యలపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ స్ట్రీట్ లైట్ ఏ ఈ తో మాట్లాడి కొత్త వీధి దీపాలు వేయించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రమణమూర్తి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# 10వేల సోలార్ ప్లాంట్లు ఏర్పాటు: సీఎండీ పృథ్వీతేజ్

- **33,556 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పదివేల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు**
- **వినియోగదారులకు 77 కోట్ల రూపాయల లబ్ధి**
- **విశాఖ జిల్లాలో అత్యధికంగా 1501 ప్లాంట్ల ఏర్పాటు**



**విశాఖపట్నం, మే 1, మేజర్‌న్యూస్ :** ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని వినియోగదారులకు పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి సరికొత్త రికార్డు సృష్టించామని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఈపీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో సబ్సిడీపై గ్రిడ్ కనెక్టెడ్ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను అందిస్తున్న పీఎం సూర్యఘర్ పథకానికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ గృహ వినియోగదారుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుందని సీఎండీ తెలిపారు. ఇప్పటివరకు 33,556 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన పదివేల రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లను గృహ వినియోగదారులకు ఏర్పాటు చేసామన్నారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి 77 కోట్ల రూపాయలు సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెన్స్ (సబ్సిడీ) ని వినియోగదారులకు లబ్ధి చేకూరిందన్నారు. ఇందులో శ్రీకాకుళం జిల్లాలో 1066 మంది వినియోగదారులకు 3282 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లు, పార్వతీపురం మన్యం 135 మందికి 414 కిలోవాట్లు, విజయనగరం 935 మందికి 2955 కిలోవాట్లు, విశాఖపట్నం 1501 మందికి 5588 కిలోవాట్లు, అనకాపల్లి 757 మందికి 2378 కిలోవాట్లు, అల్లూరి సీతారామరాజు ఆరుగురికి 22 కిలోవాట్లు, డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ 561 మందికి 1812 కిలోవాట్లు, కాకినాడ 1139 మందికి 4036 కిలోవాట్లు, తూర్పుగోదావరి 1199 మందికి 4099 కిలోవాట్లు, పశ్చిమగోదావరి 1228 మందికి 4090 కిలోవాట్లు, ఏలూరు 1473 మందికి 4877 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లను నిర్మించామని వివరించారు. ఈ పథకాన్ని వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ ఇంటి మిద్దెపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకొని విద్యుత్ బిల్లులను గణనీయంగా తగ్గించుకొనే అవకాశాన్ని వినియోగించుకోవాలని వినియోగదారులందరికి సీఎండీ విజ్ఞప్తి చేసారు. ఈ పథకంలో భాగంగా ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలనుకొనే వినియోగదారులు తమ ఇంటి పైకప్పుపై కనీసం 100 చదరపు అడుగుల స్థలం కలిగి ఉండాలన్నారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొన్నవారికి 30,000 రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేలు, 3 కిలోవాట్లకు గరిష్టంగా 78,000 రూపాయల వరకు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. 3 కిలోవాట్లు ఏర్పాటు చేసుకొన్న ఇంటికి నెలకు కనీసం 360 యూనిట్ల వరకు ఉత్పత్తి అవుతుందని, ఇంటి అవసరాలకు వాడుకోగా మిగిలిన అదనపు విద్యుత్‌ను విద్యుత్ సంస్థకు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చన్నారు. ఈ పథకంలో భాగంగా సున్నా బిల్లింగ్ వచ్చిన వినియోగదారులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ ఖర్చులతో ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే ఉత్సవాలకు ఆహ్వానించి సత్కరించిందని తెలిపారు.

అపార్టుమెంట్లలోని కామన్ సర్వీస్ కు ఉన్న కాంట్రాక్టు లోడుకు అనుగుణంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. 500 కిలోవాట్ల వరకు కిలోవాట్ కు 18,000 రూపాయల చొప్పున సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకొనేందుకు ఈఎంఐ పద్ధతిలో చెల్లించేందుకు అతి తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. ఇందుకోసం వినియోగదారులు పీఎం సూర్యఘర్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని, అందులో ఎంపానల్ అయిన 347 మంది వెండర్స్ లో తమకు నచ్చిన వారివద్ద నుంచి సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు గానీ, నెట్ మీటర్ కోసం గానీ ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని స్పష్టం చేసారు.

## వెంకటరాయని కోనేరులో చెత్తను తొలగించాలి



**పాలకొండ, మే 1: మేజర్ న్యూస్:** పాలకొండ నగర పంచాయితీ నడిబొడ్డున ఉన్న వెంకటరాయని కోనేరు వద్ద విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయి. నిత్యం అనేకమంది పాదచారులకు, వాహనదారులకు ఈ కోనేరు గట్టు ప్రాంతం రాకపోకలకు ఒక మంచి దారిగా ఉంటుంది. బస్ స్టాండ్ కు, అనేక విద్యాలయాలకు, ప్రభుత్వ కార్యాలయకు వెళ్ళేవారికే కాక ఓపెన్ జిమ్ మరియు వాకింగ్ చేసే ఎంతో మందికి ఇది ప్రధాన మార్గం. ఈ పరిసర ప్రాంతవాసి అయిన దుంపల చిన్ని తన సొంతనిధులు వెచ్చించి ఈ ప్రాంతాన్ని కాలుష్యానికి, అపరిశుభ్రతకు దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నా నగరపంచాయితీ అధికారులు మాత్రం దీనిని పట్టించుకోవటంలేదు. ఒక వైపు దుంపల చిన్ని చెరువుగట్టుపై ఉన్న కలుపు మొక్కలు తీయిస్తూ ఉంటే ఆ పక్కనే ఉన్న చెత్తను తరలించడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వివేకానంద స్కూల్ ప్రాంతం వద్ద, డోలా యాత్ర జరిగే మండపం వద్ద చెత్త విపరీతంగా పారవేస్తున్నారు. కనీసం దీనిని తొలగించి బ్లీచింగ్ వేసే పని చేసేందుకు కూడా నగరపంచాయితీ అధికారులకు తీరికలేకపోవడం విడ్డూరం. ఒకప్పుడు పాలకొండ వాసుల దాహార్తిని తీర్చిన ఈ కోనేరు ఇపుడు ఈ చెత్త వేయడంవల్ల అది ఆ నీటిలో కలిసి పూర్తిగా కలుషితమవుతుంది, నీటిలో కలిసిన వ్యర్ధాలను చెరువులోని చేపలు తినడం వల్ల మృత్యువాత పడుతున్నాయి వాటిని పట్టుకునే వారికి లీజుకు ఇవ్వడంపై చూపిన శ్రద్ధ రక్షణపై చూపడంలేదు. దోమల బెడద మరీ ఎక్కువ అయ్యి పరిసర కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఆ మార్గం గుండా వెళ్లే వాసులు దుర్గంధంతో ముక్కు మూసుకుని ప్రయాణిస్తున్నారు. అక్కడ అధికారులు ఎంతో సొమ్ము వెచ్చించి ఏర్పాటు చేసిన బిన్ కూడా చెత్తలో చెత్తలా కలిసిపోయింది. ఈ సమస్యలన్నీ స్థానికుడైన దుంపల చిన్ని అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. దయ చేసి ఇప్పటికైనా అక్కడ నుండి చెత్తను తొలగించి ఆ ప్రాంతాన్ని ప్రజలకు అనువుగా మార్చమని పాలకొండ ప్రజలు కోరుతున్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా వెళ్లిన కౌన్సిలర్లు సస్పెన్షన్



**బొబ్బిలి, మే 1: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణ రావుపై టిడిపి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలియజేసిన పదిమంది వైసీపీ రెబల్ కౌన్సిలర్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా నాయకుల దృష్టికి తీసుకొని వెళ్తామని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విప్ ను ధిక్కరించిన పదిమంది కౌన్సిలర్లు ఓమ్మి లక్ష్మి, కొర్లాపు రామారావు, పందిరిపల్లి అమ్మనమ్మ,దిబ్బ సునీత,తెంటు పార్వతి,బొత్స రవణమ్మ,మరిపి తిరుపతిరావు,సావు శారద మరియు సీర శ్రీలక్ష్మిల ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని చెప్పారు. పార్టీ విప్పును దిక్కరించిన కారణంగా,వారిపై సస్పెన్షన్ వేటు వేయమని జిల్లా అధిష్టానానికి, అదేవిధంగా రాష్ట్ర అధిష్టానానికి నివేదిక పంపిస్తామని తెలియజేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మద్దతు తో వైసీపీ నుంచి గెలుపొందిన పదిమంది కౌన్సిలర్లు టిడిపికి మద్దతివ్వడం అనేది చాలా నీచమైన చర్య అని ఆరోపించారు. వారంతా ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గి ఈ పని చేశారో తెలియదని అన్నారు. వెళ్లిపోయిన పదిమంది కౌన్సిలర్ స్థానంలో కొత్తవారిని వార్డు ఇన్చార్జులుగా నియమించుకుంటామని తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల కాలం కోసం ఈ విధంగా టిడిపి రాజకీయం చేయడం చాలా విచారకరం అని అన్నారు. రాజులు డబ్బు మదంతో రాజకీయాలను ఎలాగైనా మేనేజ్ చేయగలరని విమర్శించారు. కౌన్సిలర్స్ వెళ్లిపోయినా,ప్రజలు మాత్రం వైసిపి వెనకే ఉన్నారని తెలిపారు. ఈయనతో పాటు ఎంపిపి ప్రతినిధి శంభంగి వేణుగోపాల్ నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ చోడిగంజి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులు కాపాడుకుందాం




**ఆరిలోవ, మే 1, మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికవర్గంపై చేస్తున్న దాడిని మేడే స్ఫూర్తితో ఐక్యంగా తిప్పికొడుతూ, కార్మిక హక్కులను కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వి నరేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం ఆరిలోవ సీఐటీయూ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ నిర్వహించారు . ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రవేట్ సంస్థలకు దారాధత్తం చేయడంతో పాటు కార్మికహక్కులను కాలరాసే విధంగా విధానాలు అవలంభిస్తోందన్నారు. కార్మికచట్టాలను యజమానులకు అనుకూలంగా లేబర్ కోడ్స్‌ను తేవడంతో పాటు వ్యవసాయరంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతోందన్నారు. బిజెపి కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యురాలు పి. శంకర్, డి. నాగరాజులు జెండావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఐ సి నాయుడు, బీ.రత్నం, కే. సత్యనారాయణ, బి. సూరి మని,ఎస్ రంగమ్మ, ఎస్. గౌరీ, ఏ రమణ, జి. లక్ష్మీనారాయణ, ఎన్. కనకమాలక్ష్మి, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం




**సీతంపేట మే 1 మేజర్ న్యూస్:** శాప్ స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్ర ప్రదేశ్ ఆదేశాల మేరకు, ప్రాజెక్ట్ ఆఫీసర్ యస్వంత్ కుమార్ రెడ్డి ఐటిడిఏ సీతంపేట వారి ఆధ్వర్యంలో వివిధ క్రీడల్లో వేసవి శిక్షణ శిబిరాలు ఐటిడిఏ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో గురువారం ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులు నెల రోజుల పాటు జరుగును. బాస్కెట్ బాల్, హాకీ, అథ్లెటిక్స్, మరియు బ్యాడ్మింటన్ క్రీడల్లో శిక్షణ ఇవ్వబడును. ఈ శిక్షణ శిబిరాలు ఐటీడీఏ సీతంపేట కు సంబంధించిన పాలకొండ ఆశ్రమ ఉన్నత పాఠశాల మరియు భామిని మోడల్ పాఠశాలలో క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, శిక్షకులు ఎస్ ఈశ్వరరావు, ఎం దిలీప్, రాజేష్ మరియు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మోడీ సభకు తరలి వెళ్లిన కూటమి నాయకులు, కార్యకర్తలు




**గుమ్మలక్ష్మీపురం, మే 1 మేజర్ న్యూస్:** నేడు అమరావతిలో జరగనున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు మండలం నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు బస్సులో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సాల్మన్ రాజు, మండల తెదేపా కన్వీనర్ పాడి సుదర్శన్ రావులు జండా ఊపిరి ప్రారంభించారు.

## యాంత్రీకరణ పనిముట్లు పంపిణీ




**పాలకొండ, మే 1, మేజర్ న్యూస్ :** గిరి మాలతీ రైతు ఉత్పత్తి కంపెనీల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు చూసిన ప్రతి స్ప్రేర్స్.20 నీటి పంపులు తార్ ఫైన్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సంస్థ, నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన సమావేశం లో దుడ్డు కళ్ళు గ్రామం, గుమ్మలకి పురం మండలం, పార్వతీపురం మన్యం జిల్లాలో జరిగింది. ఈ కార్యక్ర మంలో అశోక్ కుమార్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ టి రాజశేఖర్ శాస్త్రవేత్త ఉద్యానవన పరిశోధన కేంద్రం పెద్దపేట మాట్లాడుతూ మారు మూల గ్రామాల్లో వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పని రైతులు ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరమని జీడిపం టలో మెలికలు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అది లాభాలు వస్తాయని రైతులకు ఉద్యానవన సంబంధించిన శిక్షణ కల్పించారు సన్యాసిరావు మాట్లాడుతూ రైతు ఉత్పత్తి కంపెనీలో రైతులు భాగస్వామ్యం కావాలి. ఎఫ్ పి ఓ ద్వారా వచ్చే 40 % సబ్సిడీ లు రైతులు పొందాలి అని తెలియజేశారు. రైతులు పాత విత్తనాలను సీడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకుంటే సహజ వ్యవసాయం చేసినా దిగుబడి వస్తుంది. హైబ్రిడ్ విత్తనాలు వాడితే ఎరువులు వేస్తేనే దిగుబడి వస్తాయి. ఎరువులు వాడటం వలన నేల పాడవుతుంది, మనకి కూడా అనారోగ్యాలు వస్తాయి. పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. అందువలన పాత విత్తనాలను జాగ్రత్తగా సీడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకోండి అని చెప్పారు. మేము పని చేస్తున్న ప్రాంతాల్లో వివిధ రకాల పాత విత్తనాలను పరిరక్షిస్తున్నాం అని చెప్పారు. నాటు కోళ్లు పెంచమని చెప్పారు, దీనివల్ల అదనపు ఆదాయం వస్తుందని అన్నారు. కూరగాయలు తోటలు వేసుకోవడం వల్ల ఇంటికి సరిపడా ఉంచుకొని మిగతావి అమ్ముకోవడం ద్వారా అదనపు ఆదాయం వస్తుందని చెప్పారు. చెరువుల్లో చేపలు పెంచడం, చేపల చెరువు గట్టు వద్ద కూరగాయల పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఏ మొక్కలు కావాలి అని అడగగా రైతులు బొప్పాయి, మామిడి, సపోటా, జామి, మునగ మొక్కలు కావాలి అని చెప్పారు. రైతులకు వరి లైన్ పద్ధతి, గులి రాగి పద్దతి పైన శిక్షణ ఇప్పిస్తాం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరి మాలతి రైతు ఉత్పత్తి కంపెనీ సీఈవో తిరుపతిరావు ఎన్ అనూప్ కోఆర్డినేటరఆర్ట్స్ సూర్యం సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## సింహాచలం ఘటన బాధాకరం

### బొత్స శవ రాజకీయాలు మానుకో

### డీసీసీబీ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున



**చీపురుపల్లి, మే 1 మేజర్ న్యూస్:** సింహాచలంలో జరిగిన ఘటన బాధాకరం, దురదృష్టకరమని, అంత మంది భక్తులు చనిపోవడం బాధ కలిగిస్తోందని డీసీసీబీ చైర్మన్, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. ఇటువంటి సంద ర్భంలో వైసీపీ నాయకులు శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలి కారు. స్థానిక విలేకరులతో ఆయన గురువారం మాట్లా డారు. ఈ ఘటనపై వైసీపీ నాయకులు మాట్లాడిన మాటలు సబబుగా లేవన్నారు. బొత్స సత్యనారాయణ లాంటి సీనియర్ నాయకులు కూడా ఇటువంటి పరిస్థితుల్లో శవ రాజకీయాలు చేయడం సరికాదన్నారు. ప్రజల మంచి చెడులను ఆలోచించి, వారిని సురక్షితంగా ఉంచాలని నిరంతరం ఆలోచించే ప్రభుత్వమని చెప్పారు. ఈ సంఘటన జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి మరణించిన వారికి పరిహారం ప్రకటించడంతో పాటు, విచారణకు కూడా ఒక కమిటీని నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భక్తులు, అధిక సంఖ్యలో ప్రజలు చేరే ప్రదేశాల వద్ద ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు.

## ఘనంగా మే డే




**రామభద్రపురం, మే 1, మేజర్ న్యూస్:** కార్మికుల హక్కుల రక్షణకు, దోపిడీ విముక్తి కోసం, సమ సమాజ సాధన కోసం పోరా డాలని,సి ఐ టీ. యు రామభద్రపురం మండల సెక్రటరీ బలస శ్రీనివాస రావు పిలుపునిచ్చారు 8 గంటల పని దినం కోసం జరిగిన పోరాటంలో చిందిన కార్మికలు రక్తం తో వెలిసిన ఎర్ర జెండా నాయకత్వంలో ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం దోపిడీ విముక్తి కోసం పోరాడిన స్ఫూర్తితో రాష్ట్రం లో కూటమి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం, విజయనగరం జిల్లా లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పై పోరాడాలని. దోపిడీ దారులు కి టీ. సి ఎస్ హుర్స కంపెనీలు కు ఎకరా భూమి 99 పైసలుకే ఇచ్చి దుర్మార్గం మైన చర్యలు ను తిప్పి కొట్టాలని , భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సక్రమంగా నిర్వహించాలని. ఆటో కార్మికులు, కళాసి లకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సి ఐ టీ యు జెండా ఎగురవేశారు. అంగన్వాడీ వర్కర్స్, మినీ వర్కర్స్ కు తెలంగాణ లో ఇచ్చిన విధంగా మన రాష్ట్రంలో కూడా వేసవి సెలవులు ఇవ్వాలి అని, స్టిల వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలి,పని భారం తగ్గించాలి. పాల్గొన్నవారు సత్యవతి, రాధ, చిన్నమ్ములు, భవాని, వెంకీ, అరుణ ,ఆటో యూనియన్ నాయకులు బి.సోములు,రామకృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కళావతి



**పాలకొండ, మే 1, మేజర్ న్యూస్:** పాలకొండ నుంచి వీరఘట్టం వెళ్లే రహదారిపై పణుకువలస జంక్షన్ వద్ద గురువారం ఉదయం పణుకువలస ఎస్సీ కాలనీకి చెందిన ఒక ద్విచక్ర వాహనదారుడ్ని గుర్తు తెలియని వాహనం డీ కొట్టి వెళ్లి పోయింది. ఈ నేపథ్యంలో అటు వైపుగా వెళ్తున్న పాలకొండ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు, పాలకొండ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ విశ్వాసరాయి.కళావతి ఆక్సిడెంటుకు గురై రోడ్డుపై పడి ఉన్న భాదితుడ్ని చూసి, వెంటనే తన యొక్క కార్ ఆపి, తన కార్ డ్రైవర్ సురేష్, స్థానికుల సహాయంతో ఆ భాధితుడికి రోడ్డు మీద నుంచి అక్కడే నీడగా ఉన్న ప్రదేశంకు తీసుకువెళ్లి కళావతి గారు మానవత్వం చాటుకున్నారు. ఈ క్రమంలో కళావతి వెంటనే 108 అంబులెన్సుకు ఫోన్ చేశారు. అప్పటికే 108 అంబులెన్సు పార్వతీపురం వెళ్లి ఉండటంతో వెంటనే ఒక ఆటో మాట్లాడి ఆ భాదితుడ్ని ఆటోలో పాలకొండ ఏరియా ఆసుపత్రికి కళావతి గారు తరలించారు. ప్రస్తుతం ఆ భాదితుడు పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాద భాదితుడికి సకాలంలో సహాయం చేసి, అండగా నిలబడిన కళావతిని పలువురు అభినందిస్తున్నారు.

## ప్రధాని మోడీ సభకు తరలి వెళ్లిన కూటమి నాయకులు కార్యకర్తలు




**సీతానగరం, మే 1 మేజర్ న్యూస్:** నేడు అమరావతిలో జరగనున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు మండలం నుంచి కూటమి నాయ కులు, కార్యకర్తలు బస్సులో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో ప్రసన్న కుమార్ ఏపీవో బాలకృష్ణ మండల తెదేపా పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు. కంకణపల్లి అరవింద్. తేంటు అప్పలనాయుడుతో పాటు పలువురు జెండా ఊపిరి ప్రారంభించారు.

## ఐక్యతతో కార్మిక హక్కులను సాధించుకుందాం



**గుమ్మలక్ష్మీపురం, మే 1, మేజర్ న్యూస్:** ఐక్యతతో కార్మిక హక్కులను సాధించుకుందామని సిఐటియు నాయకులు కే. గౌరీశ్వరరావు అన్నారు.గురువారం స్థానిక ఏపీ గిరిజన సంఘం కార్యాలయం లో నిర్వహించిన మే డే ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. శ్రామికుల శబ్దానికి ఒక ప్రపంచ వ్యాప్త ప్రతిధ్వని అని, 1886 మే 1న అమెరికాలో జరిగిన హేయ్ మార్కెట్ పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి చారిత్రాత్మక మలుపు తీసుకువచ్చిందని తెలిపారు. శ్రామికులు ఎనిమిది గంటల పని దినం కోసం తమ జీవితాలను ఘనంగా పెట్టారు. ఈ పోరాటమే నేటి ప్రపంచ కార్మికులకు స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. ఈ తరహా త్యాగాల ఫలితంగా మనకు ఇవాళ చిన్నపాటి హక్కులు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. కానీ నేటి పరిస్థితుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో.. అవినీతి, పుట్టిన పేదరికం, కాంట్రాక్టర్ విధానం, కార్మికుల హక్కుల అవమానం, కార్పొరేటీకరణ వలన ఉపాధి లోపం, నిరుద్యోగం, న్యాయమైన వేతనాలపై అనగతొక్కడం వంటి ఎన్నో కష్టాలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇలాంటి సందర్భంలో మే డే మన అందరికీ ఒక జ్ఞాపకం శ్రమకు గౌరవం ఇవ్వాలనే, కార్మికులను కేవలం శక్తిగా కాకుండా ఒక మేధా స్వరూపంగా గుర్తించాలనే భావనతో మన హక్కుల కోసం నిరంతరం పోరాడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి హమాలీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పంటల సాగుకు ముందస్తు ప్రణాళికలు అవసరం



**గరుగుబిల్లి, మే1,మేజర్ న్యూస్:** పంటల సాగుకు ముందస్తు ప్రణాళికలు అవసరమని...అదే విధముగా నవధాన్య విత్తన కిట్లును అందుబాటులో ఉంచాలని పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాబర్ట్ పాల్ అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు ట్రస్ట్ నూతన కార్యాలయ ప్రాంగణం లో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి,మండ లాలకు చెందిన ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఖరీఫ్ పంటల ప్రణాళిక తయారి నవ ధాన్యాల సాగుపై గురువారం ఒక రోజు జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వ్యవ సాయాధికారి రాబర్ట్ పాల్ మాట్లా డారు. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడంతో పాటు, ప్రకృతిని, భూమిని పరి రక్షించుకోవ డ%శీ% మన బాధ్యతని పేర్కొన్నారు. రుతుపవనాల ఆగమనానికి ముందే 30 రకాల పంటలను విత్తనాలను కలపి వేసుకోవడం వలన పలు ప్రయోజనాలు రైతులకు కలుగు తాయన్నారు.ఇందుకోసం జిల్లాలోని ప్రతి రైతు సేవా కేంద్రం వద్ద నవ ధాన్యాలు కిట్లును రైతులకు అందు బాటులో ఉంచాలని, నవ ధాన్యాలు సాగు చేసే రైతులు విస్తీర్ణం ఈ క్రాప్ బుకింగ్ చేయడం జరుగుతుంద న్నారు.జిల్లాలోని వ్యవసాయ అను బంధ సంస్థలుతో సమన్వయంతో కలిసి పనిచేయడం వలన రైతులు ఆర్థికంగా లబ్ది పొందుతారన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయం డి పి యం పి షణ్ముఖ రాజు మాట్లాడుతూ రైతులు యొక్క భూములలో మట్టి నమూనా పరీక్ష లు కార్యకర్తలు సహకారంతో చేసు కోవడం వలన తక్కువగా ఉన్న పోషకాలు గుర్తించడం మరియు నివారణా చర్యలు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందన్నారు.రీజ నల్ టెక్నికల్ అధికారి జి హేమ సుందర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయని గ్రామాలలో కూడా రైతు సేవా కేంద్రం వద్ద నవ ధాన్యాలు కిట్లు ను సిద్ధం చేయాలని రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకునేలా కార్యకర్తలు అందు బాటులో ఉండాలని. 365 రోజులు భూమిపై పంటలు పండించుకోవడం వలన బహుళ ప్రయోజనాలు కలుగు తాయన్నారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రేగిడి విజయభారతి, జట్టు సంస్థ డైరెక్టర్ ప్రహరాజ్, రైతు సాధికార సంస్థ ప్రతినిధి బి బాను ,రాజారావు, యన్. ఎఫ్. ఏ గొల్లు అన్నపూర్ణ, గొల్లు మురళీమోహన్ ,మరడాన గౌరీశంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్లు అరెస్టు



**పాలకొండ, మే 1, మేజర్ న్యూస్ :** పట్టణంలో సైబర్ నేరగాళ్ళను సాంకేతిక పరిజ్ఞాతం తో పట్టుకున్నట్లు డిఏస్పీ రాంబాబు తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకొండలో ఈ నెల 20 న పట్టణానికి వచ్చిన భామినికి నారాయణరావు అనే వ్యక్తి నుండి నేరగాళ్ళు మొబైల్ ఫోన్ దొంగిలించి 92,700 రూపాయిలను యూపీఐ ద్వారా చెల్లింపులు చేసారు. భాదితుడు పాలకొండ పోలీసు కార్యాలయంలో పిర్యాదు చెయ్యగా వారి సూచన మేరకు సైబర్ క్రైమ్ వారు అకౌంట్ ఫ్రీజ్ చేయించడం జరిగింది. అయితే బాధితుడి బ్యాంకు స్టేట్మెంట్ ఆధారంగా ట్రాన్సక్షన్స్ గుర్తించి ఎంక్వయిరీ చేసి నిందితులను గుర్తించారు. నిందితులలో ఇద్దరు పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడుకి చెందిన మేకల వెంకటేష్, మహమ్మద్ బాషాతో పాటు గజపతినగరం కు చెందిన పసుపురెడ్డి గోపీచంద్ లను అరెస్ట్ చేసిన డీఎస్పీ రాంబాబు మీడియా ముందు హాజరు పరిచారు. వీరివద్ద నుండి 90,200 రూపాయలు రికవరీ చేసినట్టు డీఎస్పీ తెలిపారు. ఇన్వెస్టిగేషన్ లో తమకు గైడెన్స్ ఇచ్చిన పార్వతీపురం ఎస్పీ మాధవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చురుకుగా పనిచేసి కేసు చేదించిన సీఐ చంద్రమౌళి, ఎస్సై ప్రయోగ మూర్తిని ఈ సందర్భంగా అభినందించారు.

## ఘనంగా మే డే




**బలిజిపేట , మే 1, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ప్రజా సంఘాల ద్వారా ర్యాలీ నిర్వహించి మేడే యొక్క నా గొప్పతనము ప్రజలు సాధించవలసిన హక్కుల గురించి పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన సిపిఎం నాయకులు యమ్మల మన్మథ రావు మాట్లాడుతూ ప్రజలకు మేడే ఆవశ్యకత మరియు అవగాహన కల్పించుకోవాలి ప్రజల యొక్క హక్కులను పరిరక్షించుకోవాలి మరియు కాపాడుకోవాలని ప్రజా సంఘాలు మరియు ప్రతి పౌరుడు కూడా తమ యొక్క విధులను సక్రమంగా నిర్వహించాలి పనికి తగ్గ వేతనము తీసుకోవాలి అని నినాదంతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు .




# ప్రతిభతోనే ఉన్నత అవకాశాలు

### ఎమ్మెల్యే విజయచంద్ర




**పార్వతీపురం, మే 1, మేజర్ న్యూస్ :** క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరచి ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని స్థానిక శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర పేర్కొన్నారు. స్థానిక ఆర్.సి.ఎం కార్యాలయ సముదాయం ఆవరణలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయి వేసవి శిక్షణా తరగతులను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకువచ్చి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. చదువులో మొదటి స్థానం నిలిచిన విధంగానే క్రీడల్లో కూడా జిల్లా ఖ్యాతిని ఇనుమడించాలని ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యం పెంపొందించుకొనేందుకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణ, ఏకాగ్రతకు తోడ్పాటునిస్తాయన్నారు. పిల్లలు ఎంచుకున్న రంగంలో రాణించేవిధంగా తల్లిదండ్రులు ప్రోత్సంచాలని కోరారు. క్రీడాకారులు ఆసక్తి కలిగిన క్రీడా విభాగంలో కఠోర సాధనతో శ్రమించి లక్ష్యాన్ని సాధించాలన్నారు. శిక్షకుల ద్వారా మెళుకువలు తర్ఫీదు పొంది అత్యుత్తమ ప్రతిభను చూపాలని సూచించారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడలను తిలకించారు. వేసవి క్రీడా శిక్షణా శిబిరానికి క్రీడా సామాగ్రిని ఎమ్మెల్యే శిక్షకులకు అందజేశారు.జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో క్రీడా మౌలిక సదుపాయాలు కలిగిన 50 కేంద్రాల వద్ద 18 క్రీడా అంశాలలో అథ్లెటిక్-5, ఆర్చరీ-3, బాస్కెట్ బాల్-1, బ్యాడ్మింటన్ 5, బాక్సింగ్ -2, క్రికెట్-1, చెస్-1, ఫెన్సింగ్-1, హ్యాండ్ బాల్-3, హాకీ-1, కబడ్డీ-3, ఖోఖో-1, కిక్ బాక్సింగ్-1, కరాటే-6, టైక్వాండో-3, స్టాఫ్ బాల్ 1, వాలీ బాల్-8, యోగా- 4 నైపుణ్యం కలిగిన శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులతో తర్ఫీదు ఇవ్వనున్నట్లు వివరించారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా క్రీడా శిక్షణ శిబిరాల వద్ద ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్స్, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమలో జిల్లా విద్యా శాఖ అధికారి రమాదేవి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎం.మురళీ కృష్ణ, అంతర్జాతీయ బాక్సర్, అర్జున్ అవార్డు గ్రహీత సీరా జయరాం,ఆర్చరీ జిల్లా కార్యదర్శి డి.టీ.గాంధీ, పి.ఈ.టీలు, పీడిలు, క్రీడాకారులు, తదితరులు, పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి: శ్యామల

**మక్కువ , మే 1, మేజర్ న్యూస్ :** అసంపూర్తిగా నిలచిపోయిన గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి బి శ్యామల గృహ లబ్ధిదారులకు సూచించారు. గురువారం హౌసింగ్ డే సందర్భంగా మండల కేంద్రమైన మక్కువ గ్రామంలో గల లే ఔట్ ని ఆమె తో పాటు మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిడి స్వరూపరాణి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లే ఔట్ లో గృహ నిర్మాణాల ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని వారు లబ్ధిదారులకు సూచించారు. అసంపూర్తిగా నిర్మాణాలు నిలిపివేసిన లబ్ధిదారుల వివరాలు గృహ నిర్మాణ శాఖ అధికారుల నుండి సేకరించారు. అసంపూర్తిగా నిలిపివేసిన గృహాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని వారు సూచించారు. అనంతరం మర్కొండిపుట్టి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమమును పరిశీలించి , సాయంత్రము లోపు 100 శాతం పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. తదుపరి మర్కొండిపుట్టి గ్రామంలో జరుగుతున్న ఉపాధి




పనులలో భాగముగా ఫారం పాండుల పనిని పరిశీలించారు . వేతదారులు వేసవి వడ దెబ్బకు గురికాకుండా తగు సౌకర్యములు చర్యలు చేపట్టాలని ఏపీవో శంబంగి ఈశ్వరమ్మ , ఈసీ వెంకట్ లక్ష్మి లో ఆదేశించారు. ఇదే గ్రామంలో అంగన్వాడీ కేంద్రమును సందర్శించి గర్భిణీ మరియు బాలింతలు రక్త హీనత నివారణ కార్యక్రమము అమలు పరిశీలించారు. రక్త హీనత నివారణ కార్యక్రమం సక్రమముగా అమలను నిరంతరము పర్యవేక్షించ వలిసినదిగా సూపర్వైజర్ కు సూచించడమైనది.

## పాలవలసలో ఘనంగా డాక్టర్ సుంకరి జన్మదిన వేడుకలు



**గుర్ల. మే 1 మేజర్ న్యూస్:** మండలంలో పాలవలస గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుంకరి రమణమూర్తి జన్మదిన వేడుకలు ఘనంగా పాలవలస గ్రామంలో నిర్వహించారు. గురువారం పాలవలస గ్రామములో డాక్టర్ సుంకరి రమణమూర్తి తన స్వగృహంలో జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు జిల్లా స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు మధ్య కేక్ కట్ చేశారు పేదలకు సీట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ సుంకర రమణమూర్తి మాట్లాడుతూ జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు అదే విధంగా గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తన కోరిక అన్నారు రోడ్లు విద్యా వైద్యం, తదితర వాటికోసం ప్రత్యేక తన దృష్టి పెట్టినట్టు తెలిపారు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పెద్దలు నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు యువనేత రామ్ మల్లికి నాయుడు మండల స్థాయి నాయకులు సన్యాసినాయుడు కిరణ్ కుమార్ తదితరుల ఆశీస్సులతో తన గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అందిస్తున్న అన్నారు తనకు ఇంత ఆదరణ అందజేసిన గ్రామస్తులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమాలో గ్రామ నాయకులు గేదెల అప్పలనాయుడు వల్లూరి భాస్కరరావు తాడి భాస్కరరావు నారాయణరావు పొట్నూరు అప్పలనాయుడు పెనుమజ్జిచిన్నమనాయుడు. వల్లూరి పైడితల్లి సుంకరి సత్యము వల్లూరి పైడినాయుడు నారాయణరావు సుంకరి జన సుంకరి ఉపేంద్ర పొట్నూరు పైడినాయుడు సూరి నాయుడు రామారావు అప్పారావు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గర్భాం రవితేజ పాఠశాలకు ప్రథమ స్థానం .
## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ప్రథమ స్థానంలో తాడ్డి హాసిని



**మెరకముడిదాం మే 1 మేజర్ న్యూస్:** గర్భాంలో గల రవి తేజ పబ్లిక్ స్కూల్ సరస్వతీ నిలయం గా మారింది. ఆ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థిని తాడ్డి.హాసిని ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష లో మండలంలో 88 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం. తరచుగా ఈ పాఠశాల విద్యార్థులు, పబ్లిక్ పరీక్షల్లో అయితేనేమి, ప్రవేశ పరీక్ష ల్లో అయితేనేమి సత్తా చాటుతూనే ఉన్నారు. ఇటీవల గర్భాం మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ లో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని తాడ్డి. తనూజ ఆరవ తరగతి వరకూ రవి తేజ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి ఆరవ తరగతి లో మోడల్ స్కూల్ లో చేరిన విద్యార్థినే కావడం ఆ పాఠశాల కే ఆదర్శం. కాగా ఈ ఏడాది ఆరవ తరగతి కి జరిగిన ప్రవేశ పరీక్ష లో రవితేజ పాఠశాల విద్యార్థిని తాడ్డి. హాసిని మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. 88 మార్కులు సాధించి ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. అలాగే చెల్లూరి. తనుష్ కుమార్ నాయుడు 87 మార్కులతో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. 86 మార్కులతో సిరియాల. ప్రదీప్ నాయుడు తృతీయ స్థానంలో నిలిచాడు. వీరి ప్రతిభకు మండల విద్యాశాఖ అధికారి ఎం. చంద్రశేఖర్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ అభినందనలు తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన తాడ్డి. హాసిని తల్లిదండ్రులు శ్రీను ప్రైవేట్ కంపెనీలో పని చేయగా, తల్లి రమ గృహిణి. తమ కుమార్తెకు మండలంలో ప్రథమ ర్యాంకు రావడం పట్ల తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేశారు. గర్భాం గ్రామానికి చెందిన చెల్లూరి తనుష్ కుమార్ నాయుడు 87 మార్కులతో ద్వితీయ స్థానం పొందాడు. 86 మార్కులతో తృతీయ స్థానంలో సిరియాల. ప్రదీప్ నాయుడు నిలిచాడు. మండలంలో మొదటి పది ర్యాంకుల్లో 8 ర్యాంకులు గర్భాం గ్రామానికి చెందిన శ్రీ రవితేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకోవడం పట్ల గ్రామ పెద్దలు తాడ్డి. వేణుగోపాలరావు, తాడ్డి సన్యాసినాయుడు, సత్తారు జగన్మోహన్రావు, సత్తారు శ్రీనివాసరావు, తాడ్డి. శ్రీధర్, తాడ్డి.చంద్ర శేఖర్, స్థానిక రవితేజ స్కూల్ కరస్పాండెంట్ విసినిగిరి. శంకర్ మాష్టారు అభినందనలు తెలిపారు.

## 7వ తరగతి విద్యార్థి మిస్సింగ్



**లక్కవరపుకోట, మే 1, మేజర్ న్యూస్:** మండలములోని రెల్లి గౌరమ్మ పేట గ్రామానికి చెందిన బత్తిన కోటేశ్వరరావు అనే 7 వ తరగతి విద్యార్థి గత కొన్ని రోజులుగా కనిపించడం లేదని ఎల్ కోట పోలీసులుకు తల్లి దండ్రులు పిర్యాదు చేయడం తో ఎస్ ఐ నవీన్ పడాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు ఇచ్చిన వివరాల ప్రకారం బత్తిన కోటేశ్వరరావు ఎల్ కోట ఎస్ సి హాస్టల్ లో ఉంటు జడ్పీ హై స్కూల్ లో 7 వ తరగతి చదువుతుండేవాడని వేసవి సెలవులు ఇచ్చి పది 7 కావస్తున్నా ఇంత వరకు ఇంటికి రాక పోవడం తో స్నేహితుల బందువుల ఇళ్లకు వెళ్లి ఆరాతీసినా ఆచూకి కానరాలేదని బుధవారం సాయంత్రం వచ్చి అబ్బాయి తండ్రి బత్తిన సురిదేముడు ఇచ్చిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు ఈ విషయం పై హాస్టల్ వార్డెన్ ని వివరన అడగ్గా కుర్రాడు స్కూల్ కి సరిగ్గా వేళ్ళని కారణంగా అతడిని రెండు నెలలక్రితమే హాస్టల్ నుంచి పంపేశామని ఈ విషయం తల్లిదండ్రులకి తెలిపాము అన్నారు పాఠశాలకు కూడా ఫిబ్రవరి 24 నుంచి అబ్బాయి రావడం లేదని ఎచ్ ఎం తెలిపినట్లు పోలీసులు తెలిపారు విద్యార్థి 4 అడుగుల ఎత్తు నలుపు రంగులో ఉంటాడని ఎవరికైన కనిపిస్తే ఎల్ కోట పోలీస్ స్టేషన్ కి తెలపాలని ఎస్ ఐ ప్రజలకు విజ్ఞప్తి చేసారు

## సబ్సిడీ పరికరాలను అర్హులకు అందజేసిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**లక్కవరపుకోట, మే 1, మేజర్ న్యూస్:** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ కార్పొరేషన్ల ద్వారా కల్పించే సబ్సిడీ రుణాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి అన్నారు . గురువారం ప్రధాన మంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ స్కీంలో భాగంగా జామి మండలం రామయ్యపాలెం గ్రామానికి చెందిన మాకిరెడ్డి అప్పలనాయుడుకి రూ. 1,05,000/- సబ్సిడీతో రూ. 3,00,000/- గల ఆటోను లబ్ధిదారుడకు తన చేతుల మీదుగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమరి అందించారు ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ . కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వివిధ పథకాలలో భాగంగా ప్రజలకు సబ్సిడీపై రుణాలను అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న గౌరవ.ప్రధాన మంత్రివర్యులు శ్రీ నరేంద్ర మోడీ కి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాసూకీ ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కిమిడికి ఘన సన్మానం



**చీపురుపల్లి మే 1 మేజర్ న్యూస్:** జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గా నియమితులైన కిమిడి నాగార్జునకు చీపురుపల్లి నివాసంలో విజయనగరం ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. నాగార్జునను సత్కరించిన వారిలో జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సెక్రటరీ బి అచ్యుత రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాస రావు, వైస్ ప్రెసిడెంట్ యమ్ వేణు గోపాల్ రావు, ఎ వి యన్ రాజు, జి బి రవి కిరణ్ స్టేట్ కౌన్సిల్ , యు వి రమణ స్టేట్ కౌన్సిల్ యమ్ రాజ్ కుమార్ యూత్ కౌన్సిల్ , జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల సాధికారతకు చంద్రబాబు కృషి



**బాడంగి, మే 1, మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని ఎప్పుడు అభివృద్ధి పథంలో నడిపించే ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతుందని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ, గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు అన్నారు. గురువారం మండలంలోని ఎరుకుల పాకలు గ్రామంలో చేపట్టిన ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం లో బాగంగా వృద్ధులు దివ్యాంగులు వితంతువులు తదితర వర్గాలకు చెందిన వారందరికీ అధికారులతో పాటు ఆయన కూడా ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. బలహీన వర్గాల సాధికారతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని అనారోగ్యంతో బాధపడిన వారు వితంతువులు వృద్ధులు దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్లను పెంచి 1వ తేదీకి అందిస్తున్నారని ఈ సందర్భంగా వారందరూ తరపున ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## డీసీసీబీ సేవల విస్తరణకు కృషి చేయాలి: ఎమ్మెల్యే లోకం మాధవి



**చీపురుపల్లి మే 1 మేజర్ న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలను మరింతగా విస్తరించి ముందుకు తీసుకు వెళ్లాలని నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యులు లోకం నాగ మాధవి అన్నారు. విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్గా కిమిడి నాగార్జున నియమితులు అయిన సందర్భంగా గురువారం చీపురుపల్లి లో నాగార్జునను గజ మాలలు, జ్ఞాపిక, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. నాగార్జున మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ లు తనకు అప్పగించిన బాధ్యతలను అందరి ఆదరాభిమానాలతో సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది చంద్రశేఖర రావు, కలిదిండి పాణి రాజు, పల్లేడ భాస్కరరావు, జనసేన నాయకులు మట్టా అయ్యప్ప, చెల్లిబోయిన రాము, కొవ్వాడ రఘు, పతివాడ రఘు, కనకాల రామారావు, బంటుమల్లి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలి వేణుగోపాల స్వామి ఆలయం అభివృద్ధికి, మొదటి నెల జీతం విరాళంగా ఇచ్చిన "కింతలి సౌమ్య:



**బొబ్బిలి, మే 1: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణానికి చెందిన కింతలి వెంకట రమణ కుమార్తె సౌమ్య పూణేలో సాఫ్టువేర్ ఇంజనీరుగా ఉద్యోగంలో చేరింది. ఈ మేరకు తన మొదటినెల జీతాన్ని సుమారు రూ. 50,000/లు ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) చేతుల మీదుగా బొబ్బిలి వేణగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తన తల్లిదండ్రులతో కలిసి చెక్కును గురువారం ఎమ్మెల్యే బేబీనాయన కి అందజేయగా, కింతలి సౌమ్య పెద్దమనసును ఎమ్మెల్యే అభినందించి, జీవితంలో ఉన్నత స్థాయికి వెళ్లి, పదిమందికి ఆదర్శంగా ఉండాలని ఆశీర్వదించారు.

## సుంకి పరిసరాల్లో ఏనుగులు సంచారం

**బోళ్ల సత్తిబాబుకు చెందిన డ్రిప్ సిస్టమును ధ్వంసం చేసిన కరిరాజులు**

**కోకో,మామిడి పంటను ధ్వంసం చేసిన ఏనుగులు**

**డ్రిప్ సిస్టంను ధ్వంసం చేయడంతో రైతుకు తీవ్ర నష్టం**





**గరుగుబిల్లి, మే1,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సుంకి గ్రామ సమీపంలో సంచరిస్తున్న ఏనుగులు గురువారం బోళ్ళ సత్యనారాయణ (సత్తిబాబు)కు చెందిన పామాయిల్ తోటలోని డ్రిప్ సిస్టమును ధ్వంసం చేయడంతో పాటు, కోకో,మామిడి, తదితర పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. దీంతో తీవ్ర నష్టాల కు గుర య్యామని రైతు సత్యనారా యణ తెలియజేశారు.కొమరాడ, జియ్యమ్మవలస మండలాల్లో సంచరించిన ఏనుగులు గడిచిన రెండు రోజుల క్రితం మండలంలోకి ప్రవేశించాయి. ప్రవేశించిన ఏనుగులు గుంపు సుంకి గ్రామ పరిసరాల్లోని పామాయిల్ తోటల్లో సంచరించాయి. పామాయిల్ తోటల్లో సంచరించిన ఏనుగులు గుంపు పామాయిల్ తోటకు నీరు కట్టేందుకు పొలంలో ఏర్పాటు చేసిన డ్రిప్ సిస్టమును ధ్వంసం చేయడంతో పాటు కోకో, మామిడి, తదితర పంటలను పాడు చేశాయని రైతు బోళ్ళ సత్యనారా యణ తెలిపారు.ఏనుగులు డ్రిప్ సిస్టముతో పాటు, పంటలు పాడు చేయడంతో తీవ్ర నష్టాలకు గుర య్యామని తెలియజేశారు.ఏనుగు లు పంటలు పాడు చేయడంతో తీవ్ర నష్టాలు గురయ్యామని ఈమేరకు పరిహారం చెల్లించేందుకు అధికారు లు తమ చర్యలు చేపట్టాలని కోరా రు.అదేవిధంగా సుంకి తదితర గ్రామాల కు చెందిన రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందో ళనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రాం తం నుంచి ఏనుగులు గుంపును తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్



**పాచిపెంట, మే 1,మేజర్ న్యూస్:** పాచిపెంట మండల పరిషత్ అధికారిగా ఎమ్ .ఎల్. ఎ న్. ప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీవో స్థానం లో ఇదే కార్యాలయంలో ఏవోగా పనిచేసిన బి వి జె పాత్రో ఇన్చార్జి ఎంపీడీవో బాధ్యతలు చేపట్టే వారు. ఆయన స్థానంలో సీతానగరం మండలం లో పనిచేసిన ఎం ఎల్ ఎన్ ప్రసాదు పదోన్నతి పై పాచిపెంట ఎంపీడీవో గా ఉన్నత అధికారులు ఆదేశాలు మేరకు ఆయన ఈరోజు ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ పరిధిలో మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎవరికి ఏ అవసరమైనా ప్రజలు నన్ను నేరుగా కలవచ్చునని ఆయన అన్నారు. ప్రజలకు ఎల్లవేళలు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తమ పరిధిలో ఉన్నవి పరిష్కరించడమే ఉద్యోగ బాధ్యతని అన్నారు. ఈయన వెంట ఏవో జనార్ధన్ పాత్రో ఉన్నారు.

# 'మేడే' తో ఎరుపెక్కిన వీర బొబ్బిలి




### పాల్గొన్న ప్రముఖ సినీ నటుడు నారాయణమూర్తి

**బొబ్బిలి,మే 1: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణ కళాసి సంఘం ఆఫీస్ వద్ద మేడే జెండాను పట్టణ కళాసీ సంఘం అధ్యక్షులు భోగాది అప్పలస్వామి ఉదయం ఆవిష్కరించారు.అనంతరం మేడే పాటలు పాడారు. అనంతరం సాయంత్రం 3గం,,లకు కళాసి సంఘం ఆఫీస్ నుండి చర్చి సెంటర్ మీదుగా మేదరబంద, మార్కెట్, స్టేట్ బ్యాంక్, వేణుగోపాలస్వామి కోవెల మీదుగా తాండ్రపాపారాయ సెంటర్ వద్ద ఉన్న బహిరంగ సభ ప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించి ముగించారు. ర్యాలీలో గిరిజన బాల బాలికలు కింద్రి ప్రదర్శించారు. ఉత్సాహపూరిత వాతావరణం లో అమరుల నృత్యగానం నెత్తుటి దీపాలతో బహిరంగ సభ ప్రారంభమైంది. ఈ సభకు పట్టణ కళాసి సంఘం కార్యదర్శి మరియు రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరి వర్మ అధ్యక్షత వహించారు. అనంతరం వక్తలు ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటులు ఆర్. నారాయణ మూర్తి మాట్లాడుతూ కార్మికులు అంటే యంత్రాలు కాదని వాళ్లు మనుషులేనని వాళ్ల కుటుంబాన్ని, సోంత అవసరాలను తీర్చుకోవడానికి వాళ్ళకంటూ కొంత సమయం ఉండాలని అలా ఉండాలంటే 8 గంటల పని దినం శాస్త్రీయమైనదని అన్నారు. అది సాధించుకోవాలంటే సమైక్య పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రధాన వక్త రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ 1886లో 8 గంటల పని దినం కోసం కార్మిక వర్గం పోరాడి 139 సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతో పురోగతి సాధించి అత్యంత ఆధునిక యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. దీని ఫలితంగా కార్మికులకు పని గంటలు తగ్గాల్సి ఉండగా దోపిడీ వర్గాలు పనిగంటలను పెంచుతున్నాయి. స్వదేశీ విదేశీ బడా కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అందుకు అనుమతినిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చింది అని అన్నారు. సామ్రాజ్యవాదుల చేతుల్లోని ప్రపంచ బ్యాంకు అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి వాటి ఆదేశాల ప్రకారం మన పాలకులు నడుస్తున్నారు. అప్పుల కోసం బిచ్చమెత్తుతూ వారు




పెట్టిన షరతులను పాటిస్తున్నారు. ఫలితంగా ప్రత్యక్ష వలస పాలన సాగిన 1947 తో పోలిస్తే ఈనాడు విదేశాలకు మన సంపద కొన్ని వందల రెట్లు తరలిపోతోంది. అని మన రాష్ట్రంలో జూట్ మిల్లులు చెరుకు ఫ్యాక్టరీలు పత్తి ఆధార జిన్నింగ్ స్పిన్నింగ్ మిల్లులతో సహా చిన్న ఉత్పాదకత యూనిట్లు మూతకు గురవుతున్నాయి. 1990 ల తర్వాత ప్రపంచీకరణ తీవ్రమవడంతో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నది. ధరలలో అస్థిరత నిరుద్యోగం పెరగడం ఆర్థికమాంద్యం, ద్రవ్యోల్బణం వంటి పరిస్థితులు తరచూ తలెత్తుతున్నాయి అని అన్నారు. పట్టణ కళాసీ సంఘం అధ్యక్షులు బోగాది అప్పలస్వామి, రాష్ట్ర కమిటీ సభ్యులు బి. శంకర్రావు, ప్రముఖ న్యాయవాది కళాసి సంఘం న్యాయ సలహాదారు మజ్జి జగన్నాధరావు, ది బొబ్బిలి మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కర్రోతు శంకర్రావు తదితరులు ఈ సభలో పాల్గొని ప్రసంగించారు. పట్టణంలోని కార్మికులు, కళాసీలు వివిధ గ్రామాల నుంచి రైతులు, గిరిజనులు పాల్గొన్నారు.

# పీఎం మోడీ పర్యటనను విజయవంతం చేయండి: టీడీపీ



**చీపురుపల్లి మే 1 మేజర్ న్యూస్:** అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభంలో ప్రధాని మోదీ శుక్రవారం పాల్గొననున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు కోరారు. గురువారం చీపురుపల్లి నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు ఆదేశాలతో ఆయన ఆధ్వర్యంలో ప్రధాని మోడీ అమరావతి పర్యటన, సభ విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజనతో రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి రైతులను ఒప్పించి ముప్పై వేల ఎకరాలు భూమిని సమీకరించి, రాష్ట్ర పరిపాలన అమరావతి నుంచే జరిగేలా తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు నిర్మించటంతో పాటు ప్రధాని మోడీ సహకారంతో శాశ్వత రాజధాని నిర్మాణం కూడా చేపట్టారని తెలిపారు. కానీ వైసీపీ నేత జగన్మోహనరెడ్డి తాను కూడా అమరావతికి అనుకూలమని సంకేతాలతో ఎన్నికల్లో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో అమరావతికి తీరని ద్రోహం చేశారన్నారు. ఫలితంగా రాజధాని ఏదో తెలియని దుస్థితి ఎదుర్కొన్న రాష్ట్ర ప్రజలు జగన్ దుష్ట పరిపాలనపై కసితో సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అమరావతి రాజధాని నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మే రెండున భారత ప్రధాని నరేంద్రమోడీ అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభోత్సవ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చీపురుపల్లి నియోజకవర్గ నాలుగు మండలాల ఎన్డీయే కూటమి నాయకులు రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, బలరాం, గవిడి నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల తొలగించిన చేతి పంపు..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని మారుతి నగర్ జంక్షన్ వద్ద చేతి పంపు హెడ్ భాగాన్ని తొలగించి ఎటువంటి మరమ్మతులు చేపట్టకుండా గత కొద్ది రోజులుగా విడిచిపెట్టడంతో చేతిపంపు లోపలి భాగాలు పూర్తిగా పాడైపోతున్నాయి. స్థానికులు త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. అత్యధిక రద్దీ గల ఈ ప్రాంతంలో అందరూ అవసరాలు తీర్చే చేతి పంపును తొలగించేందుకు స్థానిక వ్యాపారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీ ప్రజా అవసరాలను గుర్తించి తక్షణమే మరమ్మతులు నిర్వహించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పెరుగుతున్న వ్యాసము దృష్ట్యా ఇప్పటికైనా పంచాయతీ అధికారుల స్పందించి కనుమరుగు కాబోతున్న చేతిపంపును వినియోగంలోకి తీసుకురావాలని మారుతి నగర్ వాసులు కోరుకుంటున్నారు.

## డయాలసిస్ పెన్షన్ అందజేత..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణంలోని హట్కో కాలనీ ప్రాంతానికి చెందిన తాళాసు సత్యం కు నూతనంగా మంజూరైన డయాలసిస్ పెన్షన్ 10000/ రూపాయలను గురువారం ఉదయం అందజేసిన టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలగ ప్రహర్ష, సదాశివుని రాంబాబు, వార్డు సభ్యులు బతకల సంతోషి, మాజీ ఎంపిటిసి కింజరాపు చిన్నవాడు. హట్కో కాలనీకి చెందిన సత్యం గత కొన్నాళ్లుగా రెండు కిడ్నీలు పాడైపోవడంతో డయాలసిస్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం డయాలసిస్ పెన్షన్ మంజూరు చేయడం పట్ల సత్యం ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే



దేవరాపల్లి, మే 1, (మేజర్ న్యూస్) : మండలంలోని రైవాడ గ్రామంలో శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు.శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ప్రెసిడెంట్ గా గ్రామానికి చెందిన దాలిబోయిన నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ గా చల్లా పెద్ద ఎరుకనాయుడు,సెక్రెటరీ గా కిష్టం అచ్చుంనాయుడు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పనులకు సెలవు ప్రకటించుకుని, ఎరకాలమ్మ ఆలయం వద్ద సమావేశం జరుపుకుంటామని వారు తెలిపారు.

## పది పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు.

పలాస,మే 01,మేజర్ న్యూస్.

మే డే...ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా పలాస కాశీబుగ్గ జీడీ కార్మికులకు సంబంధించిన క్యాషూ లేబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లేబర్ కోలని పరిధిలో గల ఆర్టీసీ డిపో వద్ద మేడే దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్యాషూ లేబర్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శిష్టు.గోపీ,కౌన్సిలర్ అంబటి.మాధురి,లీగల్ అడ్వైజర్ కొమర దేవరాజు మరియు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అంబటి ఆనంద్ చేతుల మీదిగా కార్మిక ఐక్యత జెండాను ఆవిష్కరించి కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా శిష్టు.గోపీ మాట్లాడుతు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మికుల సంక్షేమం పట్టించుకోకుండా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అని అన్నారు. గత ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కూడా పునరుద్ధరించకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అసంఘిటిత కార్మికుల హుక్కులను కాలరాస్తున్న ఈ ప్రభుత్వం తక్షణమే కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కార్మిక సోదరులు ఐక్యమత్యంతో పోరాటం చేసి న్యాయంగా కార్మికులకు చెందవలసిన హక్కులను సాధించుకోవాలని



పిలుపునిచ్చారు.అలాగే ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కార్మికుల పిల్లలు 1.బుడత.హారిక 552/600, 2.పల్లేటి.చరణ్ 546/600, 3.బగాది.మహి 532/600 మరియు ఇంటర్ లో 1.యాదం.రోజా 984/1000, 2.బిసాయి.అమృత 428/440 మార్కులు సాదించినందుకుగాను క్యాషూ లేబర్ అసోసియేషన్ నాయకులు వారికి దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో లండ.రమణ,బగాది.సింహాచలం, బమ్మిడి.సుధ,మార్పు.కృష్ణ, రాపాక.మహేష్,కొవిరి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులకు కూటమి ప్రభుత్వం అండ

### -కొరపాం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే రవికుమార్



ఆమదాలవలస రూరల్, మే 1, మేజర్ న్యూస్

లబ్ధిదారులు ఇంటికే వెళ్లి పెన్షన్ అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని కూటమి ప్రభుత్వం నింపుతుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం కొరపాం గ్రామంలో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. కుటుంబంలో భర్తకు పెన్షన్ వచ్చి ఆ భర్త మరణిస్తే వెంటనే భార్యకు పెన్షన్ బదిలీ చేసే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. దీనివలన అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ,అర్హులయిన వారికి నెల మొదటి తేదీనే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ పెంపుదల చేసి గడప వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో పేదలందరికీ సంక్షేమం అందుతుందన్నారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని లబ్ధిదారులకు పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఫించన్లు ఎప్పుడూ వస్తుందో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు అనేక ఇబ్బందులు పడేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటలకు కట్టుబడి హామీలు అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోతారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాగుతోందన్నారు. అవినీతిరహిత పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. జనరంజక పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని చెప్పారు. అన్ని రంగాల ప్రజలకు సకాలంలో సంక్షేమంతో పాటు కనీస మౌళిక సదుపాయాల కల్పనకు అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రతి నెల అందించే పింఛన్ అనివార్య కారణాల వలన లబ్ధిదారులు తీసుకోకుంటే మూడు నెలల పింఛన్ ఒకేసారి తీసుకునే వెసులబాటును ప్రభుత్వం కల్పించిందని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఎన్డీఏ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు నూక రాజు, సర్పంచ్ చేపన సత్తిరాజు, మాజీ సర్పంచ్ కోరుకొండ వెంకటరమణ, వండాన ఉదయ్ కుమార్, ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఐతమ్ లో అంతర్జాతీయ సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

టెక్కలి మేజర్ న్యూస్:01ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎమర్జింగ్ మెటీరియల్స్ ఫర్ టెక్నాలజికల్ అప్లికేషన్స్' అనే అంశంపై 2025 డిసెంబరు 10, 12 తేదీల్లో జరగబోవు అంతర్జాతీయ సదస్సు వెబ్సైటు, గోడ పత్రికను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సదస్సులో పైన పేర్కొన్న అంశంలో పరిశోధనలు చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు , కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణలో సదస్సు చైర్ వ్యవహరిస్తున్న ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు, కో-చైర్ ఎ.సంతోష్కుమార్, కన్వీనర్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ బి.వి.రమణ, ఆరెన్డీ డీన్ డాక్టర్ డి.శ్రీరాములు, కో-కన్వీనర్లు డాక్టర్ ఎం.వి.రత్నమణి, డాక్టర్ ఎం.రమణయ్య, డాక్టర్ ఎం.జయంతిరావు, డాక్టర్ టి. నరేష్ అసోసియేట్



డీన్ డాక్టర్ కె.వేణుగోపాల్, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, హెచ్చిడిలు డాక్టర్ డి. విజయ్కుమార్, డాక్టర్ వి.అశోక్కుమార్, డాక్టర్ వై.రమేష్, డాక్టర్ ఎం.వి.వి.చంద్రశేఖర్, డాక్టర్ పి.శ్రీహరి, డాక్టర్ పి.దినకర్, డాక్

## ట్రాన్స్ జెండర్ లను అన్ని వృత్తి రంగాలలో ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

టిడిపి యువ నాయకులు గంటా రవితేజ.
5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత.



మధురవాడ: మేజర్ న్యూస్ మే,1 మరిక వలస'నీ తోడు సొసైటీ' ఆధ్వర్యంలోట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ కోసంస్థిరమైన జీవనోపాధి కేంద్రం ను గురువారం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు కుమారుడు టిడిపి యువ నాయకులు గంటా రవితేజ మరియు 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ మధురవాడ పరిసర ప్రాంతాలలో గల ట్రాన్స్ జెండర్ కు కుట్టు మిషన్లు తో శిక్షణ ఉండి కుట్టు పని ద్వారా తమ కాళ్ళపై తాము నిలబడడానికి తద్వారా జీవన భృతి పొందడానికి నీ తోడు సొసైటీ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అనంతరం వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్ల అభ్యున్నతికై నీ తోడు సొసైటీ చేస్తున్న సేవలు అమోఘమని, తమ కాలపై తాము నిలబడి జీవనం సాగించే విధంగా తోడ్పాటు అందిస్తున్న నీ తోడు సొసైటీ సభ్యులను ఆమె అభినందించారు.

## ఈసారైనా అమరావతి రాజధాని నిర్మాణం జరిగేనా ? లేక మట్టేనా ?

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఏ వీ వర్మ రాజు




విశాఖపట్నం:అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి నాయకుల ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ అమరావతి కి రేపు విచ్చేస్తునప్రధాని నరేంద్ర మోడీ పై ప్రశ్నల వర్షం కురిపించారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏ వీ వర్మరాఈసారైనా అమరావతి కట్టేనా ? లేక మళ్ళీ మట్టేనా ? అంటూ ఆయన ఎద్దేవ చేశారు అయ్యా మీరు 10 ఏళ్ల క్రితం మట్టి తెచ్చి మా ఆంధ్రుల నోట్లో కొట్టి వెళ్ళారు. మా ఆంధ్రుల ఆశల మీద నీళ్ళు చల్లి వెళ్ళారు– ఇప్పుడు రాజధాని పునఃశంకుస్థాపనకు వస్తున్న మోడీ గారికి ఏ పి కాంగ్రెస్ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల ఆదేశానుసారం ఆమె తరుపున ఇదే అమరావతి మట్టిని బహుమతిగా పంపిస్తున్నాం. ఈ మట్టిని చూసిన ప్రతిసారి 2015లో తొలి శంకుస్థాపనలో ఇచ్చిన హామీలు గుర్తు రావాలి.– 10 ఏళ్లుగా చేసిన మోసంపై ఆత్మ విమర్శ చేసుకోవాలి.మోడీ గారు ఈ మట్టి సాక్షిగా ప్రమాణం చేసి అమరావతిలో అడుగు పెట్టాలి. – మరోసారి ఇలాంటి మోసం చేయనని మీరు వేదిక సాక్షిగా ప్రమాణం చేయాలి.– విభజన హామీల్లో రాజధాని నిర్మాణం పూర్తిగా కేంద్రం బాధ్యత వహించాలి ఆ బాధ్యతకు కట్టుబడి ఉన్నానని, ఢిల్లీని మించిన రాజధాని కట్టిస్తా అని రాసి సంతకం పెట్టాలి. – మాకు అప్పులు వద్దు. మా భావితరాల మీద ఆ భారం వద్దు. – రాజధాని నిర్మాణం కోసం బేషరతుగా రూ.1.50 లక్షల కోట్లను 3 ఏళ్లలో కేంద్రం ఇవ్వాలి. ఈ ప్రకటన మోడీ గారు చేయాలి.అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించాలి. అలాగే 10 ఏళ్లుగా అమలుకు నోచుకోని విభజన హామీలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారుఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, నగర కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని విశాఖ నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఏ వీ వర్మ రాజు తెలిపా

## కలిగొట్ల సిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్ర ం



భీమునిపట్నం, మే 01, మేజర్ న్యూస్ : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమంలో భాగంగా , వేసవిఉపసమనం పొందెందుకు చలివేంద్రం (మజ్జిగ )గురువారం, స్థానిక చిన్నబజార్,డచ్ రోడ్ నందు, భీమిలి ఎస్.ఐ. హరీష్ చేతుల మీదుగా ప్రారంభించ బడినదని, ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియ జేశారు. ఈ కార్య క్రమం వేసవి అంతా ఉంటుందని శ్రీరామ్ తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు కాలరాస్తున్న కార్పొరేట్లు !



### వారికి వత్తాసు పలుకుతున్న కేంద్ర పాలకులు !!
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణమూర్తి

మన దేశంలో కార్పొరేట్లకు ఆధిపతులుగా ఉన్నవారందరూ ఈదేశ ఆర్థికాభివృద్ధిలో చాలా కృషి చేస్తున్నారని ప్రచార మధ్యమాలు ప్రచారం చేస్తున్నాయని విశాఖపట్నం హార్బర్ పోర్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు, సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ జె వి సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. 139 వ ప్రపంచ కార్మికుల దినోత్సవమైన మేడే సందర్భంగా అల్లిపురం సిపిఐ జిల్లా కార్యాలయంలో అయన ఎర్రజెండా ఎగురవేసి మాట్లాడుతూ ఇంపొసిస్ అధినేత నారాయణమూర్తి కార్మికులు 8 గంటలు పనిచేస్తే చాలదు రోజుకి కనీసం 12 గంటలు పనిచెయ్యాలనడం, ఎల్%డ%టి అధినేత కార్మికులు వారానికి ఒక రోజు సెలవు తీసుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు భార్య కేసి చూసుకొని ఉంటారా అని అనడం దుర్మార్గపు వాఖ్యలుగా ఉన్నాయని మండి పడ్డారు. 8 గంటలు పనిదినం అనేది ఎవరో ఊరకనే ఇచ్చినది కాదని వేలాదిమంది కార్మికులు ప్రాణాలు వడ్డి సాధించుకున్న హక్కులు అని తెలిపారు. కార్మికులు రోజుకి 12 గంటలు పని చెయ్యాలని బీజేపీ రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ లు వత్తిడి తెస్తే ఏఐటీయూసీ ఐ ఎల్ ఒ కి పిర్యాదు చేసిందని వారు భారత్ అంటే మాకు చాలా గౌరవముందని ఐనా ఇలా ఎలా చేస్తారని ప్రశ్నించిన్దని ఎలాగోలాగా అవి అమలుకు పూనుకొంటున్నదని దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల మెడపైన కత్తిపెట్టి ఎలాగైనా అమలుకు ఉపక్రమించడం అన్యాయం అని ఆవేదన చెందారు. కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా మార్చి హక్కులు కాలరాయాలని చూస్తున్నారని ఈ నేపథ్యంలో మే 20 వ తేదీన దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా వీటిపై పోరాటానికి చిద్దమౌతున్నాయని వీటిలో సంఘటిత, అసంగటిత కార్మికులందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మికు వ్యతిరేక విధానాలపై నిరసన తెలపాలని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ మేడే కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, రాష్ట్ర సమితి సభ్యుడు పార్టీ సీనియర్ నాయకుడు సీహెచ్ రాఘవేంద్రరావు, కార్యవర్గ సభ్యులు అత్తిలి విమల, పాత్రపిల్లి చంద్రశేఖర్, నాయకులు జి కాసులరెడ్డి, నెయ్యాల నాగభూషణం, అప్పికొండ దేముడమ్మ, బొత్స పుష్పలత, నెలివాడ అప్పన్న, పి నారాయణరావు, పి ఎ రాజు, ఎ రవి, కె తిరుపతిరావు, ఎం శ్రీనివాసరావు, జి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నా

## పోరాటలతో హక్కుల పరిరక్షణ



కొత్తూరు మే 01(మేజర్ న్యూస్ ) కార్మికుల హక్కులు పోరాటలతోనే పరిరక్షణ కు సాధ్యమౌతుందని మే డే సందర్భంగా పలువురు కార్మిక నేతలు స్పష్టం చేశాం ు. సిఐటియు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కంప్లెక్స్ సమీపంలోసిటు జెండా ఎగుర వేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు మాట్లాడుతూ కా.ర్మిక,కర్షక,ఉద్యోగ, ఉపాధ్యాయు లు పోరాటలతో సాధించుకొన్న హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని అన్నారు. మేడే స్ఫూర్తి తో సమస్యల సాధన కోసం ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా సిర్ల పిలుపు నిచ్చారు.స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతీ రంగంలో ఎనిమిది గంటల పని దినాలు సరిగ్గా అమలు జరగడం లేదని యు టి యఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశరావు అన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139 మేడే ఉత్సవాలు

మేడే సందర్భంగా జీవీఎంసీ గాంధీ పార్క్ వద్ద బట్టలు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి పాల్గొని జెండాఎగరవేసి మాట్లాడుతూ 1886 ముందు చికాకు నగరంలో కార్మికుల వెట్టి చాకిరి విముక్తి కొరకు ఎనిమిది గంటలు పని దినం కావాలని ఆనాడు పెద్ద ఎత్తున రక్త తర్పణ చేసి ప్రాణాలు అర్పించి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం స్వాతంత్రం ముందు 44 కార్మిక చట్టాలను సాధించుకున్నవి నేడు నాలుగు లేబర్ కోట్స్ తీసుకొచ్చి బడా కార్పొరేటర్ సంస్థల యజమానులకు అనుకూలంగా కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోట్స్ రద్దు చేయాలని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఆనాడు పోరాటం చేసి 32 మంది బలిదానమై సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, మే 20 అసంఘటిత సంఘటితరంగ కార్మికులు వారి హక్కుల సాధన కొరకు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతున్నది, ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిఎం.పైడిరాజు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్. రహిమాన్ ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. కాసుబాబు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాత్రపల్లి చంద్రశేఖర్, భీంపల్లి రాము, సుంకర. నగేష్, శ్రీను,ఎన్. నాగభూషణ్, కె. లక్ష్మణరావు, శివాజీ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు



# ఐక్యతకు నిదర్శనమే మేడే

- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్,

- శ్రీకాకుళం, మే 01, మేజర్ న్యూస్

ఐక్యతకు నిదర్శనమే మేడే అని, మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని గొండు శంకర్ అన్నారు. నగరంలోని పొట్టి శ్రీరాములు మార్కెట్‌లో టీఎన్‌టియూసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు అని పేర్కొన్నారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో మేమూ మనుషులమే...మా శక్తికి కూడా పరిమితు లుంటాయి....ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పో రాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమని పేర్కొన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గం టలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని తెలిపారు. చికాగో పోరాటం కంటే ముందే భారత దేశంలో కలక త్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మె చేశారవి వివరించారు. ఇప్పటికీ దేశంలో అక్కడక్కడ ఈ శ్రమ దోపిడీ కళ్లకు గట్టినట్లు కనిపిస్తుంటుందని, వివిధ రంగాల్లో విద్యావంతులైన యువత నేడు అధిక శ్రమదోపిడీకి గు రవుతూనే



ఉన్నారని పేర్కొన్నారు. కార్మిక హక్కులకోసం పోరాడి విజయం సాధించిన రోజు మే 1న కార్మికులు పండగ రోజు అని పేర్కొన్నారు. కార్మికులు హక్కులను కాపాడే కార్యక్రమం కూటమి ప్రభుత్వం మన నవ్యంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపడుతున్నారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు మాదారపు వెంకటేష్, మాజీ పట్టణాధ్యక్షులు పొట్నూరు వెంకటరమణ, మార్కెట్ కమిటీ అధ్యక్షులు కోరాడ హరగోపాల్, కార్మిక నాయకులు, కార్మిక సోదరులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

## ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం



గార, మే 01, మేజర్ న్యూస్ : ప్రతి పేదవానికి పింఛన్ సకాలంలో అందిస్తున్నామని అందుకునేటప్పుడు ఆ పేదవాడు ఆనందం హద్దులు లేవని శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. గార మండలం కళింగపట్నం పంచాయతీ కె మత్స్యలేసం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కచ్చితంగా కూటమి ఇచ్చిన హామీ మేరకు ఒకటో తేదీని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు అన్ని వర్గాల వారికి ఆసరాగా పింఛన్ల పంపిణీ ఓ జాతర్ల సాగుతుందని తెలిపారు. ఆర్థిక స్వావలంబన అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ పింఛన్ల పథకం అందరికీ సంతోషం కలిగిస్తుందని వారి బ్రతుకుతెరువు కోసం ఎంతో ఉపయోగకరంగా మారిందని పింఛన్ అందగానే వారి ఆనందానికి హద్దులు లేవని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తించి ఎవరికి అన్యాయం జరగకుండా అన్ని చర్యలు తీసుకొని సకాలంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణం నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నా

## ఎచ్చెర్ల పోలీసు స్టేషను ను అకస్మిక తనిఖీ చేపట్టిన..జిల్లా ఎస్పి కెవి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం/,ఎచ్చెర్ల మే 01. ఎచ్చెర్ల పోలీసు స్టేషను ను ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్లో నిర్వహిస్తున్న ముఖ్యమైన రికార్డులు, కేసు ఫైలు దర్యాప్తు పెండింగ్ ఉన్న ముఖ్యమైన కేసులు, నాన్ బెయిల్ బుల్ వారెంట్ ల వివరాలు పై ఆరా తీసి పెండింగ్ నకు గల కారణాలు పై వివరణ అడిగారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలు సందర్శన చేసి, గ్రామాల్లో అల్లర్లు,ఘర్షణలు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా వుంచాలన్నారు.గ్రామస్తులతో మమేకమై గ్రామాల్లో శాంతియుత వాతావరణ నెలకొనేల చర్యలు చేపట్టాలన్నారు.రాత్రి సమయంలో నిర్వహించి గస్తీ విధులు గురించి ఆరా తీసి పకడ్బందీగా బీట్ వ్యవస్థను పటిష్ఠంగా అమలు చేసి ప్రతి బీట్ పాయింట్ సందర్శించి నేరాలు నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు ఉదయం,సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాలు తనిఖీలు చేపట్టి అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశాలు లేకుండా నిఘా పెంచాలని పేకాట శిబిరాలు పై నిరంతరం దాడులు చేపట్టాలన్నారు. సంకల్పం కార్యక్రమం లో భాగంగా ప్రతిరోజు గ్రామాలలో సందర్శించి మహిళలు చిన్నారుల సంబంధిత నేరాలు,మాదక ద్రవ్యాలు నియంత్రణ,సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాలు,శక్తి యాప్ పై విస్తృత స్థాయిలో గ్రామీణ ప్రజానీకానికి అవగాహన కల్పించాలని పలు అంశాలపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశాలు చేశారు

## కార్మికులు ఐక్యతగా ఉంటే మనుగడ



ఆమదాలవలస, మే1, మేజర్ న్యూస్

కార్మికులంతా ఐక్యతతో ఉంటేనే చట్ట పరంగా కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా కార్మిక సంఘాల అధ్యక్షుడు చాపర రమేష్ పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా పాతినవానివీధిలో ఉన్న కామ్రేడ్ చాపర అప్పారావు భవనం వద్ద, కార్మిక జెండాను గురువారం ఎగురవేసి, మే డేను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరిగే కార్మిక దినోత్సవం రోజున కార్మికులంతా మరింత ఐక్యంగా పోరాటాలు ,ఉద్యమాలు, సాగించాలని ఆయన కోరారు. జిల్లాలో అనేకమంది కార్మికులు దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని, వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జిల్లాలో గల అనేక కర్మాగారాల్లో, పూర్తిగా కాంట్రాక్టర్, ఔట్సోర్సింగ్ కార్మికులతో, భారీ యంత్రాల వద్ద పనిచేస్తున్నారు తప్ప, ఆయా యాజమాన్యాలు రెగ్యులర్ కార్మికులను, నియామకాలు చేపట్టడం లేదని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రంగంపై, దుర్మార్గపు చర్యలు చేపడుతుంది తప్ప, వీరి సంక్షేమ పథకాలు చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సరళీకృత ఆర్థిక విధానాలు, కార్మిక వర్గాన్ని మరింత దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకీ కార్మిక వర్గాలపై, ధనిక వ్యాపార వర్గాల దోపిడీ పెరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, కార్మిక చట్టాలను, సంక్షేమ పథకాలను, ప్రభుత్వం విధిగా అమలు చేయాలని, ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు, టీ. ధనుంజయరావు, మరియు ,జూట్ కార్మికులు, మంగం అప్పారావు. వెలమల విష్ణు. వాడాడ రమణమూర్తి .గ్యాస్ కార్మికులు సత్యనారాయణ పంతులు, పొట్నూరు రమణ, కోటి, శ్రీనివాస్, మేటికోటి ప్రసాదరావు, కార్మిక జెండాను ఎగరవేశారు. అనంతరం కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, అంటూ, పలు నినాదాలు చేపట్టారు

## వెంకటేశ్వర స్వామి దేవాలయం కి ఎమ్మెల్యే భూమి పూజ



గార, మే 01, మేజర్ న్యూస్: సనాతన సాంప్రదాయంలో దేవాలయాలు ఎంతో అవసరమని ప్రతి గ్రామంలో దేవాలయం ఉండాలని శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. కళింగపట్నం పంచాయతీ కె మత్స్యలేసం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భూమి పూజ నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రాలు మంగళ వాయిద్య నడుమ అర్చక బృందం ఆధ్వర్యంలో ఈ భూమి పూజ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలియుగ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు రాష్ట్రంపై చల్లగా ఉండాలని ఆయన ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందించనున్నామని, రాష్ట్రం సుభిక్షంగా సంతోషంగా ఉండాలని ఆ స్వామివారి కోరుకుంటున్నామని తెలిపారు. దేవాలయాలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి పౌరులపై ఉందని దేవాలయాలు ఉంటే ఆ గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని సుభిక్షంగా ఉంటుందని సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో ఉంటారని అందువల్ల దేవాలయాలు ఏర్పాటు చేసుకోవడానికి అందరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమానికి స్థానికులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

## ప్రధాని శంఖుస్థాపన తరలిన కొత్తూరు నేతలు.

కొత్తూరు మే01(మేజర్ న్యూస్ ) అమరావతి రాజధానికి ప్రధాని శంఖు స్థాపన కార్యక్రమానికి కొత్తూరు మండలం నుండి గ్రామస్తులు తరలి వెళ్ళేరు. ఈ కార్యక్రమానికి తరలి వెళ్తున్న వాహనాలకు మండల పరిషత్ నేత యల్ తులసీ ప్రసాదరావు జండా ఊపి ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో లోతుగెడ్డ మాట్లాడుతూ 49 వేల కోట్ల రూపాయలు వ్యయం తో చేపట్టనున్న రాజధాని పనులకు ప్రధాని శంఖు స్థాపన చేయనున్నట్లు వెల్లడించారు.హైకోర్టు , సచివాలయం, అసెంబ్లీ, న్యాయమూర్తులు నివాస భవనాలు,ఎమ్మెల్యే, మంత్రులు,అధికారుల గృహ సముదాయాలకు శంఖు స్థాపన చేయనున్నారని అన్నారు. కార్యక్రమం లో మాతల గాంధీ, యల్ లక్ష్మీనారాయణ నాయుడు,యంపిడిఓ నీరజ, కార్యాలయం పర్యవేక్షకులు బి వి యస్ ప్రసాదరావు, రేగేటి కన్నయ్య స్వామి, పడాల వెంకట కృష్ణ, వెలుగు ఎ పి యం లలిత, చింతాడ కోటేశ్వర రావు, ముగిడి కృష్ణ, వెలుగు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 8న జిల్లా గొర్రెల పెంపకం దారుల

# సహకార యూనియన్ ఎన్నికలు

**ఎన్నికల అధికారి డాక్టర్ రామమోహన్ రావు**

శ్రీకాకుళం,మే,01, మేజర్ న్యూస్: ఈ నెల 8వ తేదీన గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ ఎన్నికలు జరుగుతాయని జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్ శ్రీకాకుళం ఎన్నికల అధికారి డాక్టర్ పి. రామమోహన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్, శ్రీకాకుళం. (రిజిస్టర్ నెం. 01/%సూనూ%/1995) యొక్క పాలకవర్గ సభ్యులను/ఆఫీస్ బేరర్లను ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటల నుండి పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో సంయుక్త సంచాలకులు, సమావేశ మందిరం, అంబేద్కర్ జంక్షన్ దరి, వెటర్నరీ పాలిక్లినిక్ ప్రాంగణం ఎన్నికలు రూలు 22( బి ) చేతులు పైకెత్తి చూపే పద్ధతిలో నిర్వహించబడునని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారు ప్రకటించిన ఎన్నికల ఉత్తర్వులను, ఎన్నికల అధికారి ప్రకటించిన ఎన్నికల నోటీసును మరియు ఓటర్ల జాబితాను, సంయుక్త సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, శ్రీకాకుళం వారి కార్యాలయము వద్ద గల జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ లిమిటెడ్, వారి కార్యాలయం నోటీసు బోర్డులో ప్రకటించడమైనదని, ఓటింగ్ అర్హత గల శ్రీకాకుళం జిల్లాలోని ప్రాథమిక గొర్రెల, మేకల పెంపకం దారుల సహకార సంఘంల అధ్యక్షులు అందరికీ తెలియజేయడమైనది ఆ ప్రకటనలో తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కారానికి అధిక ప్రాధాన్యం.



కొత్తూరు మే 01(మేజర్ న్యూస్) మండలంలో భూ సమస్యలు పరిష్కారానికి సిబ్బంది సహాయం తో,అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తామని తహసీల్దార్ కోప్పల బాలకృష్ణ అన్నారు. తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన ఈ విధంగా అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నమ్మకం తో తనకు కొత్తూరుకు బదిలీ చేశారని , అధికారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు. మండలం లో ఏమైనా సమస్యలు మీడియా దృష్టికి వస్తే, ఆ సమస్యలు తన దృష్టికి తీసుకొని వస్తే తన పరిధి తగిన చర్యలు చేపడతామని అన్నారు. కర్లెమ్మ రెవిన్యూ పరిది లో జరిగిన అక్రమాలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు. గతంలో డెప్యూటీ తహసీల్దార్ గా పనిచేశానని, మండల భౌగోలిక పరిస్థితుల పై అవగాహన ఉందన్నారు

## వీధి దీపాలను పరిశీలించిన కార్పొరేటర్ కెల్లా



ఆరిలోవ, మే 1, మేజర్ న్యూస్

జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో సిఐడి ఆఫీస్ దగ్గర గల హుదూద్ ఇళ్ల వీధి దీపాల సమస్యలపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ స్ట్రీట్ లైట్ ఏ ఈ తో మాట్లాడి కొత్త వీధి దీపాలు వేయించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రమణమూర్తి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# రాష్టస్థాయి" సిలంబం" పోటీలలో 38 బంగారు పథకాలు..

**- శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలంబం కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రతిభ..**

**- అభినందించిన కోచ్ ఆవాల చిన్న, తల్లిదండ్రులు..**

నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్: నరసన్నపేటలోని శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలంబం కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్టస్థాయి సిలంబం ఛాంపియన్షిప్ 2025 పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ లో రాష్ట్ర స్థాయి రెండవ స్థానాన్ని సాధించారని కోచ్ ఆవాల చిన్న తెలియజేశారు. ఏలూరు జిల్లా కలిదిండి గ్రామంలో ఎస్వీఆర్కే ఇండియా ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సిలంబం ఛాంపియన్షిప్ 2025 పోటీలలో నరసన్నపేట పట్టణంలోని శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలంబం (కర్రసాం) కోచింగ్ సెంటర్ (బొడ్డవలస) విద్యార్థులు 38 మంది విద్యార్థులకు ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్స్, 16 మంది విద్యార్థులకు ద్వితీయ స్థానంలో రజిత పథకాలు, 22 మంది విద్యార్థులకు తృతీయ స్థానంలో కాంస్య పథకాలు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక బొడ్డవలసలోని శ్రీకృష్ణ మార్షల్ ఆర్ట్స్ సిలబం కోచింగ్ సెంటర్ వద్ద విద్యార్థులను అభినందించిన తంగుడు శ్రీధర్ మరియు సోదరులు, టేకి సుధీర్ మాస్టర్, సిలంబం కోచ్ ఆవాల చిన్న, విద్యార్థుల తల్లిదండ్రులు.



విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు విద్యార్థులను అభినందిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. కోచ్ ఆవాల చిన్న మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలో సిలంబం కోచింగ్ ను విద్యార్థులకు అందించడం జరుగుతుందని, పురాతనమైన క్రీడా విన్యాసాలను విద్యార్థులకు తర్ఫీద్ ఇవ్వడం జరుగుతుందని సమీప ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు



ఆనందపురం మే1 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలోని పలుచోట్ల కార్మిక దినోత్సవ సందర్భంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారుఐద్వా , మిడ్డి మిల్స్,ముఠా కార్మికులు పాల్గొని ఆనందపురం కూడలిలో జండా ఎగరవేశారు మే డే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికులారా ఏకం కండి, అంటూ కార్మికులు నినాదాలు చేసారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు కె .నాగరాణి, వీరన్న మాట్లాడారు. రాబోయే కాలం లో కార్మిక కోడ్ లకు వ్యతిరేకంగా 8 గంటల పని హక్కు కోసం కార్మిక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.దోపిడీ రహిత సమాజం కోసం మే డే స్పూర్తితో కార్మికులు పోరాడాలన్నారు. వేములవలస పూల మార్కెట్లో ప్రముఖ వ్యాపారవేత్త పతివాడ గోపాల రావు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ని శంకర్, లక్ష్మి ,నాగరాణి ,కృష్ణ చారి పాల్గొన్నారుఅనందపురం బ్రిడ్జి కింద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కె .అప్పల రాము జెండా ఆవిష్కరించారు. బొడ్డపాలెం కామ్రేడ్ రమేష్ భవనం వద్ద ప్రముఖ ఆయుర్వేద నిపుణులు వీరన్న జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోముఠా కార్మికులు శివశంకర్, అప్పలరాము, శరథచంద్ర, అప్పలనాయుడు, అప్పారావు, కృష్ణ చారి,మిడ్డి మిల్స్ కార్మికురాలు ఓ. ప్రమీల, బొడ్డపాలెం గ్రామం లో కె.కృష్ణ, శంకర్, రమణ, అమ్మాజీ, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడువిద్యుత్ అంతరాయం

ఆనందపురం మే1 మేజర్ న్యూస్



ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అనంతపురం 11 కేవీ మండల కేంద్రంలో హెడ్ క్వార్టర్ మెయింటినెన్స్ కొరకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మండలంలో వేములవలస అనంతపురం ఎస్సీ బీసీ కాలనీ బీపీ కల్లాల్ రోడ్ సత్య కల్యాణి అపార్ట్మెంట్ తదితర ప్రాంతాలకు గృహ వినియోగదారులకు పారిశ్రామిక వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ మండల. అప్పలనాయుడు తెలిపారు.

### పకృతి విపత్తు వలన జరిగిన

# ప్రమాదంపై రాజకీయమా

**టిడిపి రాష్ట కార్యదర్శి గంటా నూకరాజు**



భీమునిపట్నం, మే 01, మేజర్ న్యూస్: ఉత్తరాంధ్ర జిల్లాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు, ఈదురు గాలులకు గోడకూలి పలువురు మరణించిన ఘటనలో పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. అనుకోకుండా జరిగిన పకృతి విపత్తు వలన 7గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణిస్తే మానవతా దృక్లదంతో స్పందించి ఆదుకోవలసింది పోయి రాజకీయ లబ్ధికోసం అధికార పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులతో కలసి వెళ్లి ప్రమాదంలో మరణించిన, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండి సహాయక చర్యలు చేపట్టారని అన్నారు. మెరుగైన వైద్యం చేయించే విధంగా తక్షణమే అధికారులకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మరణించిన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు తక్షణ సాయం అందించారని అన్నారు. ఇలాంటి సమయంలో మానవతా దృక్పదంతో భాధిత కుటుంబాలను ఆదుకోవలసింది పోయి నీచ, నికృష్ట రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఓడిన తర్వాత బెంగళూరుకే పరిమితమయ్యారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఎన్నో దుర్ఘటనలు జరిగినా ఏనాడు తాడేపల్లి ప్యాలస్ ను విడిచిపెట్టి బయటకు రాలేదని, కానీ నేడు ఆ లెగ్ బయటపెడితే చాలు రాష్ట్రంలో ఏదో ఒక అలజడి సృష్టిస్తున్నారని అన్నారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా కచ్చులూరు బోటు ప్రమాదంలో 47 మంది, రుయా ఆసుపత్రిలో అక్షిజన్ అందక 11 మంది, విశాఖలో ఎల్ జి పాలిమర్స్ ఘటనలో 12 మంది, జంగారెడ్డి గూడెంలో నాటుసారా తాగి 46 మంది, ప్రకాశం జిల్లా పామూరులో శానిటైజర్ తాగి 13 మంది, అన్నమయ్య డ్యామ్ ఘటనలో 37 మంది, విశాఖలో క్రెన్ కుప్పకూలి 11 మంది చనిపోతే ఎన్నిసార్లు పరామర్శకు వచ్చి భాధితులకు అండగా ఉన్నారో సమాధానం చెప్పాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు. అప్పుడు జరిగిన సంఘటనలకు ఎందుకు బాధ్యత వహించలేదని ప్రశ్నించారు. తుపానులు, వరదలు వచ్చినా కనీసం స్పందించలేదని అన్నారు. 2022 లో వచ్చిన తుపానులు, వరదలు కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చారు. అవి ఎక్కడ ఇచ్చారో మీకు తెలుసా..? అని అడిగారు. వచ్చే ఎన్నికల్లో గెలిస్తే 70 లక్షల పరిహారం అందిస్తామని కాకమ్మ కబుర్లు చెబితే నమ్మే స్థితిలో ప్రజలు లేరని అన్నారు. సింహాద్రి అప్పన్న చందనోత్సవం సమయంలో అనుకోకుండా జరిగిన సంఘటనపై వికృత చేష్టలకు పోవొద్దని అన్నారు. మానవత్వం ఉంటే బాధితులకు అండగా ఉండండి లేదంటే సహాయక చర్యల్లో పాల్గొని సేవలు అందిస్తున్న వారిని అభినందించండి అని గంటా నూకరాజు అన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమిద్దాం

**మే 20 అఖిల భారత సమ్మెను విజయవంతం చేయండి**
**మేడే సభలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు పిలుపు**

మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల రక్షణకోసం ఉద్యమానికి కార్మికవర్గం సిద్ధం కావాలని, అందుకు మే20న అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఋరసింగరావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా గురువారం దొండపర్తి రైల్వే డి.ఆర్.ఎం ఆఫీస్ వద్ద నుండి ఆశీలమెట్ట వరకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ భారీ ప్రదర్శన చేపట్టింది. ఈ ప్రదర్శనలో నర్సింగరావు పాల్గొని మాట్లాడుతూ గత 140 ఏళ్ళ క్రితం 8 గంటల పనిదినం కోసం చికాగోనగరంలో కార్మికవర్గం చేసిన వీరోచితపోరాటంలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి 8 గంటల పనిదినాన్ని సాధించి పెట్టినట్లు తెలిపారు. మేడే చరిత్రను కార్మికులకు వివరించారు. పోరాడిసాధించిన కార్మిక హక్కులను, చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం పెద్దఎత్తున దాడికి దిగిందన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం నుండి కార్మికునికి యూనియన్ పెట్టే హక్కు వరకు సుమారు 29 కార్మికచట్టాలను 4 లేబర్‌కోడ్లుగా మార్చి యజమానులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. ఎల్ అండ్ టి సంస్థ యజమాని 16 గంటలు పనిచేయాలని చెప్పడం దీనికి నిదర్శనమాన్నరు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడంతో పాటు పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధికి పెద్దఎత్తున గండిగొడుతున్నారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికులను అన్యాయంగా తొలగించడానికి పూనుకుందని గుర్తుచేసారు. కార్మిక చట్టాలున్నా బిల్డింగ్, ఆటో, ముఠా, తోపుడుబండ్లు వంటి అనేక మంది అసంఘటితరంగ కార్మికులకు నేడు ఈ చట్టాలు వర్తించడం లేదన్నారు. నేడు కార్మికచట్టాలు రద్దుచేసి లేబర్ కోడ్స్ అమలు అయితే ఉన్న హక్కులను కూడా హరించుకుపోతాయన్నారు. ఈ నేపధ్యంలో మే డే స్ఫూర్తితో మే20న లేబర్ కోడ్స్ రద్దుచేసే విధంగా సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం మోడీ విధానాలనే అమలు చేస్తుందన్నారు. అందులో




బాగానే స్కీం వర్కర్స్ అయినా ఆశ అంగన్వాడి మధ్యాహ్నం భోజనం పథకం వివో ఆర్పి లకు యాపల ద్వారా పని భారాన్ని విపరీతంగా పెంచుతూ వేతనాలు మాత్రం పెంచకుండా వీరితో వెట్టి చాకిరీ వీరందని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ రాష్ట్రంలో గత 15 సంవత్సరాల నుండి కనీస వేతనాల జీవోలను సవరించటం లేదు అని దీనివల్ల కార్మికులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని ఎప్పటికైనా కనీస వేతనాలజీవోని సవరించి కనీస వేతనం నెలకు 26000 తక్కువ లేకుండా చెల్లించే విధంగా జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్నటువంటి ఆప్కాస్ కార్మికుల అందరికీ ఆప్కాస్ రద్దు చేస్తామని తిరిగి పాత కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపడతామని చెప్పడం దుర్మార్గమన్నారు ఆప్కాస్ రద్దు చేస్తే వారందరినీ డిపార్ట్మెంట్లో పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో %ఎఙబ% జిల్లా కార్యదర్శి పి.మణి, జిల్లా ఆఫీస్ బేరర్స్ పి.వెంకటరెడ్డి, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు,%జ%.కృష్ణారావు, జి.అప్పలరాజు, కె.కుమారి, టి.నూకరాజు, టి.నాయుడు, ఆర్.నాయుడు, వై.రాజు, అప్పలనాయుడు, కె.శేఖర్, ఎ.సీతాలక్ష్మి, ఎం.సిహెచ్ అప్పడు, కె.జె.అప్పారావు,శ్రీనివాస్, ఘూన్సీ ,మల్లీశ్వరి సీతారత్నం,%జ%.నరేంద్రకుమార్, తదితరులుతో పాటు పెద్ద సంఖ్యలో వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు

## దుర్గ మాంబ పండగలో జిల్లా వైసీపీ అధ్యక్షులు అమర్నాథ్



పరవాడ మే 1 మేజర్ న్యూస్

మండలంలో గల పెదముషిడివాడ శివారు గండివానిపాలెం లో దుర్గమాంబ పండుగ మహోత్సవ సందర్భంగా మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా వై.సి.పి పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాధ్ , పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట వై.సి.పి నాయకులు గండి రవి కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, పెదముషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, వై.సి.పి నాయకులు పైల అప్పలనాయుడు, బొద్దపు చిన్నారవు, యలమర్తి బుజ్జి, వై.సి.పి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమించిన గౌరమ్మ చెరువులో రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు




కశింకోట, మే 1, మేజర్ న్యూస్‌బీ

మండలంలోని తాళ్లపాలెం వద్ద గల రాంకో సిమెంట్ కంపెనీ వారు కిత్తయ్య చెరువు, గౌరమ్మ చెరువులను ఆక్రమించి రోడ్లు, వంతెనలు నిర్మించారని అనకాపల్లి జిల్లా కలెక్టర్కు గొబ్బూరు గ్రామస్తులు మార్లు ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల గొబ్బురుకు చెందిన బుద్ధ వెంకటరమణ అనే వ్యక్తి జిల్లా కలెక్టర్లుకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మండల రెవెన్యూ అధికారులు గౌరమ్మ చెరువులో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును గురువారం ఏర్పాటు చేశారు.

# కార్మికుల హక్కుల సాధనకు నిరంతర పోరాటం

: వేచలపు కాసుబాబు.




కె కోటపాడు మే 1 (మేజర్ న్యూస్) కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని చెరుకు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేచలపు కాసు బాబు అన్నారు. గురువారం మే డే సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గొర్లే దేవుడి బాబు ఆధ్వర్యంలో మర్రివలస పాతవలస దాలివలస రామచంద్రపురం గ్రామాల్లో సిపిఐ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాసుబాబు మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని అన్నారు. దశాబ్దాలపాటు భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి రంగంలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్స్ పేరుతో ఉద్యోగ భద్రతకు తిలోదకాలు ఇచ్చి కోట్లాదిమంది కార్మికులను వీధుల పాలు చేస్తున్నారని అన్నారు. సాంకేతికత పేరుతో ఉద్యోగ భద్రత నూతన ఉద్యోగ ఉపాధి అవకాశాలకు గండి కొడుతున్నారని అన్నారు. మే డే స్ఫూర్తి తో కార్మిక వర్గం ఏకమై పని గంటలు సహా కార్మిక హక్కులను చట్టాలను సాధించుకోవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి గొర్లె దేవుడు బాబు రెడ్డి అప్పలనాయుడు పొంతపల్లి రామారావు సీముసిరి సూర్యనారాయణ వర్రి అప్పారావు దమ్ము ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ఉపయోగాలపై అవగాహన సదస్సు.



నర్సీపట్నం మే 1 మేజర్ న్యూస్: నర్సీపట్నం పురపాలక సంఘం సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర అధ్యక్షతన సోలార్ పవర్ ఉపయోగముపై వార్డు సెక్రటరీలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విద్యుత్ శాఖ డీఈఈ. కె.వి త్రినాధరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ సోలార్ పవర్ ఉద్దేశాన్ని వార్డు సెక్రటరీలకు మెప్మా సిబ్బందికి తెలిపారు. సబ్సిడీతో కూడిన సోలార్ విద్యుత్తు ప్రభుత్వము మంజూరు చేస్తుందని. విద్యుత్తు బిల్లును తగ్గించుకోవడానికి...విద్యుత్ ఆదా చేయడానికి ప్రభుత్వం మంచి అవకాశం కల్పించిందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి వార్డు నుంచి కనీసం 20 మంది సోలార్ పవర్ వేసుకోవడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మనోజ్ కుమార్. మున్సిపల్ డి ఈ కామేశ్వరరావు. వార్డు సెక్రటరీలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామదేవత ఆలయంలో వెండి, బంగారు నగలు చోరీ



దేవరాపల్లి, మే 1, ( మేజర్ న్యూస్) : అనకాపల్లి జిల్లాలో బుధవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. దేవరాపల్లి మండలంలోని కొత్తపెంట గ్రామదేవత పైడిమాంబ ఆలయంలో రూ.3 లక్షలు విలువచేసే సుమారు మూడున్నర కేజీల వెండి ఆభరణాలు, ముప్పావుతలం బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు సర్పంచ్ రొంగలి వెంకటరావు తెలిపారు. గ్రామదేవత ఆలయంలో జరిగిన దొంగతనంపై పోలీసులకుసమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గుడితలుపులు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఈ చోరీచేశారన్నారు.

## మహా ప్రభు మా ఊరికి రోడ్లు వేయండి సార్



అచ్చుతాపురం మే ఒకటి మేజర్ న్యూస్..అచ్చుతాపురం మండలం నరేంద్రపురం గ్రామం గత ప్రభుత్వం వైఫల్యం ప్రజలు దృష్టిలో ఫెయిల్యూర్ అవ్వడం వలన ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది కానీ కూటమి ప్రభుత్వం ప్రజలకి రోడ్లు విషయంలో గాని అభివృద్ధి భవనాల విషయంలో కానీ అనేక భవనాలు కార్యక్రమాలు చేస్తామని చెప్పి అధికారంలోకి రావడం జరిగింది కానీ ఇప్పటికే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అయింది ఈ రోడ్లు ఇప్పటివరకు చెయ్యకపోవడం వలన ప్రజలు అలాగే రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఎప్పుడు ప్రజల కోసమే రైతుల కోసమే పని చేస్తానని అధికారులకు వచ్చిన సుందర విజయకుమార్ స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని ఉద్దేశంతో పత్రిక విలేకరుల ద్వారా తెలియజేయాలని ప్రెస్ నోట్ ఇవ్వడం అయినది దీనిపట్ల సుందర విజయకుమార్ ఎమ్మెల్యే తక్షణమే చర్యలు తీసుకొని మా గ్రామం అయిన నరేంద్రపురం గ్రామం తన యొక్క నియోజకవర్గం కాబట్టి మీరు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# లైసెన్స్ రెన్యువల్ చేయని వెంకటేశ్వర టాకీస్ ను సీజ్ చేసిన తహసిల్దార్



రావికమతం మే1 మేజర్ న్యూస్: మండల కేంద్రం వెంకటేశ్వర టాకీస్ ను తాసిల్దార్ బి. వెంకటరమణ సీజ్ చేశారు నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ ఆదేశాల మేరకు . గురువారం ఆయన సినిమా హాలు ను తనిఖీ చేసేరు. ఈ సందర్భంగా గత ఏడాది మే నెలలో థియేటర్లో ప్రదర్శనలకు బీ.ఫామ్ గడువు ముగిసినప్పటికీ నేటికీ కూడా ఈ లైసెన్సును లీజు దారుడు పునరుద్దించుకోలేదని గుర్తించారు. ఈ కారణంగా ప్రదర్శనలు నిలిపివేయాలని ఆదేశించారు. థియేటర్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంపై కూడా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే టాయిలెట్స్ లో దుర్వాసన, ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఖాళీ మద్యం బాటిల్లు ఎందుకు ఉన్నాయని లీజు దారుడు ను ప్రశ్నించారు. ప్రేక్షకులు బయటకు వచ్చే మార్గనికి అడ్డంగా పనికిరాని కుర్చీలు ఉంచడంపై మండిపడ్డారు. ప్రమాదం చోటుచేసుకున్న పక్షంలో మార్గానికి అడ్డంగా ఉన్న కుర్చీలు వలన ప్రమాద తీవ్రత ఎక్కువ అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు

## ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయకులు నుంచి లక్షలరూపాయలు కాజేసిన ఇద్దరు అరెస్ట్



రావికమతం మే 1 మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలు చేసిన ఇద్దరు మోసగాళ్లను అరెస్టు చేశామని కొత్తకోట ఎస్సై ఎం శ్రీనివాస్ గురువారం తెలిపారు. కాకినాడ జిల్లా కోటనందూరుకు చెందిన కసిరెడ్డి విద్యాసాగర్ తనను ఎండిఓగా పరిచయం చేసుకొని సెక్రటేరియట్ అధికారులతో పరిచయాలు ఎక్కువగా ఉన్నాయని అమాయకులను నమ్మించి ఎమ్మార్వో పోస్టుకు 25 లక్షల రూపాయలు, వీఆర్వో పోస్టుకు 6 లక్షల రూపాయలు, ఇతర ఉద్యోగాలకు 3 లక్షల రూపాయలు ఇచ్చిన యెడల ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురిని నమ్మబలికారున్నారు . ఈ విధంగా 32 లక్ష రూపాయలు పలువురు వద్ద వసూలు చేశారని ఎస్ఐ చెప్పారు. రోజులు గడుస్తున్నా ఉద్యోగం ఇప్పించకపోవడం , ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వకపోవడం తో అనుమానంతో కొత్తకోట గ్రామానికి చెందిన 6 లక్షల రూపాయలు ఇచ్చి మోసపోయిన బాధితుడు యర్రా శీను తనకు ఫిర్యాదు చేసారని చెప్పారు. కేసు నమోదు చేసి కసిరెడ్డి విద్యాసాగర్ తో పాటు అతని బంధువు కోటనందూరు గ్రామానికి చెందిన మలిచట్ల శ్రీనును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించమని ఎస్సై ఎం శ్రీనివాస్ తెలిపారు.

## తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే



:దేవరాపల్లి, మే 1, (మేజర్ న్యూస్) : మండలంలోని రైవాడ గ్రామంలో శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ఆధ్వర్యంలో మేడే పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేశారు.శ్రీ ఎరకాలమ్మ తల్లి తాపీ మేస్త్రిల సంఘం ప్రెసిడెంట్ గా గ్రామానికి చెందిన దాలిబోయిన నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ గా చల్లా పెద్ద ఎరుకనాయుడు,సెక్రెటరీ గా కిష్టం అచ్చంనాయుడు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ, కార్మికుల సమస్యలు పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పనులకు సెలవు ప్రకటించుకుని, ఎరకాలమ్మ ఆలయం వద్ద సమావేశం జరుపుకుంటామని వారు తెలిపారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న నర్సీపట్నం నియోజకవర్గం గ్రామీణ రోడ్లకు మహర్దశ.



నర్సీపట్నం , మే 1 మేజర్ న్యూస్ : గత ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధికి నోచుకోని నర్సీపట్నం నియోజకవర్గం ఇప్పుడు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చొరవ ప్రత్యేక శ్రద్ధతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో దూసుకుపోయేటట్లు అభివృద్ధి చేస్తున్నారు. గ్రామాల్లో సరైన రోడ్లు లేక ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ రోడ్లకు నిధు లు మంజూరు చేయించారు. నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు విశేష కృషి చేస్తున్నారు. తాజాగా నర్సీపట్నం నియోజకవర్గంలో రూ.6.55 కోట్ల విలువైన 9 రోడ్ల పనులకు ప్రభుత్వం ద్వారా అనుమతి మంజూరు చేయించారు. ఇప్పటికే స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియోజకవర్గ అభివృద్ధికి 97 కోట్ల రూపాయలు తీసువచ్చారు. గురువారం నర్సీపట్నం నియోజకవర్గానికి నాబార్డ్ కింద రూ.655.00 లక్షలు విలువైన 9 రోడ్డు పనులకు పరిపాలనా అనుమతి ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు మొత్తం 20.68 కిలోమీటర్ల మేర విస్తరించి, నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రహదారులను మెరుగుపరచనున్నాయి. ఎస్సీ, ఎస్టీ, జనరల్ కేటగిరీలకు అనుగుణంగా పనులు మంజూరు కావడం విశేషం. మంజూరైన రోడ్ల వివరాలు ఇలా ఉన్నాయి. గొలుగొండ మండలంలో నర్సీపట్నం కాకరపాడు ఆర్ అండ్ బి రోడ్డునుంచి అమ్మపేట వరకు 1.60 కి మీ, జోగుంపేట మీదుగా సాలికమల్లవరం వరకు 2. కిమీ, చోద్యం , విప్పలపాలెం మీదుగా గాదం పాలెం వరకు 2 కిమీ, కొత్తపాలెం మీదుగా దారపాలెం వరకు 3 కిమీ, మాకవరపాలెం మండలం తాళ్లపాలెం%-%జడ్.గంగవరం వరకు 1.60 కిమీ, నర్సీపట్నం మండలం వేములపూడి నుండి పెద్దఉప్పరగూడెం వరకు 1.60 కిమీ, కృష్ణాపురం నుండి వేములపూడి వయా బుచ్చన్నపాలెం 3.68 కిమీ రోడ్డు పునరుద్ధరణ, నాతవరం మండలం పీకేగూడెం నుండి లక్ష్మీపురం వరకు 1.60 కిమీ, తాండవ జంక్షన్ (డి.ఎర్రవరం) నుండి కురువాడ వరకు %-% వూటమల్ల, మాదవనగరం మీదుగా 3.00 కిమీ మొత్తం తొమ్మిది రోడ్లు మంజూరైన వాటిలో ఉన్నాయి. ఈ రోడ్డు నిర్మాణాలు పూర్తయితే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. ఈ అభివృద్ధి పనులకు ప్రోత్సాహం ఇచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## లైబ్రరీలో వేసవి శిక్షణ విద్య శిబరాలు



అచ్చుతాపురం మే 1 మేజర్ న్యూస్.. అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో విజ్ఞాన వేసవి శిబిరంలో భాగంగా నేటికీ నాలుగవ రోజు గురువారం హాజరైన విద్యార్థులు కు రిసోర్స పర్సన్ గా కె. లోవ కుమార్ బిఎస్సీ స్టూడెంట్స్ రామాయణము నుండికొన్ని ముఖ్య సంఘటనలు కథల్లో ఉన్న నీతి వాక్యాలను వివరించడం జరిగింది అంతేగాకుండా రామాయణం భారతంలో ఉన్న నీతి పదాలను పిల్లలకు వివరిస్తూ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం కి వచ్చిన విద్యార్థులకు స్థానిక లైబ్రరీ అధికారి డి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిరోజు కూడా మీ తోటి పిల్లల్ని తీసుకుని అచ్యుతాపురం శాఖ గ్రంథాలయంలో ఉచిత విద్యా శిక్షణ జరుగుతుంది అని చెప్పి తోటి పిల్లల్ని కూడా తీసుకురమ్మని ఆయన వివరించారు

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు



దేవరాపల్లి, మే 1, (మేజర్ న్యూస్) : ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలను సిఐటియు అద్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్లు కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జై భీమ్ భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు అద్యక్షులు పోటేల చంటి, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ యూనియన్ మండల అద్యక్షులు ఎం. గంగాధర్ ఎర్ర జెండాను ఎగరవేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న కార్మికులను ఉద్దేశించి మట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో పని చేస్తున్న స్కీమ్ వర్కర్లకు జీతాలు పెంచుతామని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తూ కార్మిక వర్గం మీద మరిన్ని భారాలను మోపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటితంగా, ఐక్యంగా పోరాడడం ద్వారా కార్మిక హక్కులను కాపాడు కోవచ్చునని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలని, లేబర్ కోడ్స్ రద్దు కోసం మే 20న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొనాలని వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కె.సూరిబాబు, జి. రాము, పి. ఈశ్వరావు, టి. ప్రసాద్,యు. శ్రీను, కె. నాగభూషణం, యస్. కొండలరావుతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గోన్నారు.

# నేడు విద్యుత్తు కోత

మునగపాక మే 2 మేజర్ న్యూస్ 33 కెవి పరవాడ నుంచి వెంకటాపురం వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వెంకటాపురం సబ్ స్టేషన్ పై ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏపీ ఈపీడీసీఎల్ ఈ ఈ రామకృష్ణ, ఏ ఈ జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్లు రవి, మణికంఠ తెలిపారు, ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు,టి శిరస పెల్లి,తోటాడ,గవర్ల అనకాపల్లి,మూలపేట,వెంకటాపురం, రామారాయుడుపేట, నారాయు డుపాలెం, చిన్నోడు పాలెం, తానాం గ్రామాలలో విద్యుత్ సప్లైనిలిపివేయబడును సబ్ స్టేషన్ మెయింటినెన్స్ మరియు 11 కెవి త్రీ కటింగ్ చేయుచున్నాము కావున గ్రామ ప్రజలు దీనిని గమనించుకొని మంచినీరు పట్టుకుంటారని కోరుచున్నాము

## ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ భారత జట్టుకు నర్సీపట్నం కు చెందిన చైత్ర దీపిక ఎంపిక



నర్సీపట్నం టౌన్, మే 1 మేజర్ న్యూస్ : దక్షిణ కొరియా లో జులై 20 నుంచి 30వ తేదీ వరకు జరిగే 20వ ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నర్సీపట్నంకు చెందిన స్కేటింగ్ క్రీడాకారిణి పెదిరెడ్ల చైత్రదీపిక ఎంపికైనది. గత నెల 16 నుంచి 30 వరకు మొహాలీ, పంజాబ్ లో జరిగిన భారత ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ జట్టు ఎంపిక పోటీలో చైత్రదీపిక యూత్ కేటగిరి పెయిర్ స్కేటింగ్ లో మెరుగైన ప్రతిభ చాటి భారత జట్టులో స్టానం సాధించింది. చైత్ర తన ప్రతిభను వరుసగా మూడవ సారి అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాదించడానికి అవకాశం వచ్చింది. భారతదేశం తరుపున స్కేటింగ్ లో అంతర్జాతీయస్థాయిలో రాణించి ఎక్కువ పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, జిల్లాకు గొప్ప పేరు తేవాలని పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు, క్రీడా అభిమానులు, స్నేహితులు, ప్రవాస ఆంధ్రులు, మరియు కుటుంబసభ్యులు ఆకాంక్షించారు

## జనసేన పార్టీ క్రియాశీలక ఐడి కార్డులు పంపిణీ



మునగపాక మే 2 మేజర్ న్యూస్ స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోనాగులపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశు రాం,జనసేన పార్టీ నాయకుల యల్లపు భాస్కర్ రావు ఆధ్వర్యం లో ఇంటింటికి వెళ్లి జనసేన క్రియాశీలక సభ్యత్వ చేసుకున్న సభ్యులకు క్రియాశీలక సభ్యత్వ కార్డులు మరియు పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందేశని అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన సభ్యత్వం కలిగిన కార్యకర్తకు, ప్రమాద బీమా ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్ వీర మహిళ కుర్రు సరోజిని మొల్లేటి పవనకుమార్ కొయిలాడ మోహన్ గంగాధర్ మళ్ల శివాజి తదితరుల పాల్గొన్నారు

# రాష్ట్ర మన్యం బంద్ ను విజయవంతం చేయండి

అరకులోయ,మే1,మేజర్ న్యూస్:రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ఈ నెల రెండో తేదీ శుక్రవారం నుంచి చేపడుతున్న నిరవధిక బంద్ ను విజయవంతం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా నాయకుడు వంతల. అరుణ్ కోరారు.స్థానిక గిరిజన సంఘం భవనంలో మన్యం బంద్ గోడ పత్రికలను వారు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు బాలదేవ్,అరుణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న బంద్ కార్యక్రమంలో ప్రతి ఒక్క ఆదివాసి పౌరుడు విధిగా పాల్గొనాలన్నారు.డీఎస్సీ నోటిఫికేషన్ ను రద్దుచేసి, ఆదివాసులకు ప్రత్యేక డి ఎస్ సి ప్రకటించాలని,జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలన్న డిమాండ్లతో బంద్ చేపడుతున్నట్లు వారు చెప్పారు.ఈ మేరకు వర్తకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దుకాణాలను మూసివేసి వ్యాపార లావాదేవీలను విడనాడాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన




సంఘం నాయకులు కిల్లో.జగన్నాథం, హరి,సహదేవ్, డివిఎఫ్ జిల్లా నేత కొర్రా. ప్రసన్న,ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు.మోహన్,పెసా కమిటీ నాయకులు మొర్దెన్.రమేష్, రాజ్ కుమార్, డీఎస్సీ అభ్యర్థులు గుజ్జెల.సురేష్ మోహన్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత ఫిర్యాదు ఆగిన పింఛన్

సంతబొమ్మాళి,మే 1,మేజర్ న్యూస్ :
మండలం కోటపాడు మాజీ సర్పంచ్, టిడిపి నేత చాట్ల అప్పలస్వామి ఫిర్యాదుతో అర్హురాలైన వృద్ధురాలు పింఛన్ ఆగిపోయింది. వివరాల్లోకెళ్తే కోటపాడు గ్రామానికి చెందిన క్యాన్సర్ పేషెంట్ అయినా లింగుడు ఏకాశి అనే వృద్ధురాలకు ఓ ఏపీ కోటాలో పింఛన్ అందుతున్నది. పింఛన్ దారురాలు భర్త రామోజీ మాజీ సైనిక ఉద్యోగి పేరట పింఛన్ అందుతుందని టిడిపి నేత ఫిర్యాదు చేశారు. దీంతో ఫిబ్రవరి నెల నుండి పింఛన్ ను నిలుపుదల చేశారు. 1987 సంవత్సరంలో తన భర్త స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారని , 10,000 లోపు పింఛన్ అందుతుందని అధికారులకు లిఖితపూర్వకంగా జవాబు గత నెల ఇవ్వడం జరిగిందని బాధితురాలు తెలిపారు. దీంతో ఎంపీడీవో జయంతి ప్రసాద్ ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి పింఛను ఒకేసారి గత నెలలో ఇచ్చారు. రాజకీయ కక్షతో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ఈనెల పింఛన్ ఇవ్వకుండా ఆపేశారు. స్థానిక ఎంపీడీవో సెలవులో ఉండడం స్థానిక అధికారులు సరైన సమాధానం చెప్పలేకపోయారు. దీనిపై ఈవోపీఆర్డి పద్మజ ను అడుగగా పింఛన్దారులు ఇంట్లో ప్రభుత్వం నుండి పింఛన్ ఇస్తున్నారని ఫిర్యాదు రావడంతో నిలుపుదల చేసినట్లు ఆమె తెలిపారు.

## స్పౌజ్ పెన్షన్ అందజేత...



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణం బొడ్డవలస వీధికి చెందిన తూముల వెంకటరమణ ఇటీవల మరణించడంతో అతని భార్య తూముల రూపవతి కి స్పౌజ్ పెన్షన్ను ప్రభుత్వం మంజూరు చేసింది. మంజూరైన పెన్షన్ 4000 రూపాయలను గురువారం ఈవో ద్రాక్షాయిని, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, టిడిపి నాయకులు అందజేశారు. తనకు పెన్షన్ మంజూరు చేయడం పట్ల తూముల రూపవతి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వెంకన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



మెలియాపుట్టి... మే 01. మేజర్ న్యూస్....మెలియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి కి వైసిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఆలయ ధర్మకర్త దున్నాలతో సత్కరించారు .ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆమెతోపాటు రిటైర్డ్ జడ్జి ఎన్ని ఢిల్లీశ్వరరావు, వైసీపీ నాయకులు ఉర్లాన బాలరాజు, లింగాల సంజీవరావు మాస్టారు, పోలాకి జయముని , తేజరావు తదితరులు ఉన్నారు

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు




అరకులోయ,మే1,మేజర్ న్యూస్:
అరకులోయ మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన రహదారి కూడలి వద్ద సిఐటియు నాయకులు కార్మికుల సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి కార్మిక లోకం జెండాను ఎగురవేశారు. అంతేకాకుండా నాలుగు రోడ్ల జంక్షన్ లో కార్మికులు మానవహారంగా ఏర్పడి మేడే జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన జరిగే జాతీయ సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. కార్మిక సంఘాల నేతలు రూపొందించిన కార్యచరణ ప్రణాళికను పరిగణలోకి తీసుకొని కార్మికుల సమస్యలపై సంఘటితంగా పోరాటం చేసేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఉమామహేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొద్దు.బాలదేవ్, సిఐటియు మండల నాయకుడు జె.భగత్ రాం, ఐటీడీఏ,జిసిసి,పర్యాటకశాఖ, వెలుగు,ఐసిడిఎస్ కార్మికులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంక్ లో విజిలెన్స్ తనిఖీలు..



నరసన్నపేట మే 1 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణంలోని కామేశ్వరి ఎంటర్ప్రైజెస్ వారి పెట్రోల్ బంక్ నందు గురువారం విజిలెన్స్ తనిఖీలు నిర్వహించబడ్డాయి. రికార్డులను పరిశీలించిన అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. కానీ ఎటువంటి వివరాలు బహిర్గతం చేయలేదు. 15 రోజుల క్రిందట శ్రీకాకుళం ఆర్డీవో ఈ పెట్రోల్ బంకును తనిఖీలు నిర్వహించి పెట్రోల్ బంక్ లో గల లోపాలను రిజిస్టర్లో నమోదు చేశారు. బంకు పరిసరాలను పరిశీలించి మరో మారు తనిఖీ చేస్తామని, అప్పటికల్లా వినియోగదారుల కల్పించవలసిన సదుపాయాలను కల్పించవలసిందిగా ఆదేశించారు. అయినప్పటికీ పెట్రోల్ బంక్ నిర్వహణలో ఎటువంటి మార్పులు రాలేదు. గురువారం నిర్వహించిన విజిలెన్స్ తనిఖీలలో కూడా లోపాలపై గాని, కొలతలు, తూనికలుపై ఎటువంటి విషయాలు అధికారులు బహిర్గతం చేయలేదు. పెట్రోల్ బంకుల్లో జరుగుతున్న మోసాల పట్ల అధికారులు బంక్ యజమానులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## 22 హనుమాన్ జయంతి కి పల్లెలో శోభయాత్ర




మునగపాక మే 2 మేజర్ న్యూస్ఈనెల 22న జరిగే హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకుంటూ ఆ గ్రామంలో భారీగా శోభాయాత్ర నిర్వహించాలని సమరసత సేవా ఫౌండేషన్ రాష్ట్ర ప్రముఖ కొండారెడ్డి అన్నారు. గురువారం నాడు నాగులపల్లి లో నిర్వహించిన సమరసత సేవ ఫౌండేషన్ అనకాపల్లి జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రముఖ కొండారెడ్డి మాట్లాడుతూ, ఎస్ ఎస్ ఎఫ్ ద్వారా ప్రతి గ్రామంలో దేవన కేంద్రంగా జరిగే భజన, పౌర్ణమి హారతులు, ఏకాదశి నగర సంకీర్తనలు జరుపతో వెరీ గుడ్ హిందువుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. అలాగే నెల 22న జరుగు హనుమాన్ జయంతి ప్రతి పల్లెలో కాసాయి జెండాలతో శోభాయాత్రలు నిర్వహించి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ గరిమెళ్ళ రాధాకృష్ణ, ఉత్తరాంధ్ర జోన్ ధర్మ ప్రచారక్ ఆదారి గంగాధర్,కన్వీనర్లు రాకలపాటి అరవింద, నరేంద్ర చౌదరి, ముచ్చకర్ల నాగేశ్వరరావు, జగన్నాథం, సన్యాసిరావు, రమణ మాస్టారు, వల్లేపల్లి శ్రీను, కొణతాల వెంకట్రావు, కృష్ణవేణి, లక్ష్మి, జిల్లా ధర్మ ప్రచాక్ శ్రీను, ధర్మ ప్రచారకులు సన్యాశెట్టి, వరహాలు, వెంకటరమణ, వీర మహేష్, అప్పారియా, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి ధ్యానమందిరం ప్రారంభోత్సవం



దేవరాపల్లి, మే 1, ( మేజర్ న్యూస్) : మండల కేంద్రమైన దేవరాపల్లి లో సత్యసాయి ధ్యాన మందిరం ప్రాంభోత్సవం ఘనంగా జరిగింది.గురువారం ఉదయం నుంచి భక్తి శ్రద్ధలతో బాబా వారి భక్తి గీతాలు, భజనలతో సాయి బాబా మందిర ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. బాబా వారిని మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు. సత్యసాయి సేవా సంఘం సభ్యులు బూడి ముత్యాల నాయుడును సాలువుతో సత్కరించి అభినందించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, లలితా నాయుడు, ఎం. అలమండ సర్పంచ్ దాడి జగన్, కొరుప్రోలు శ్రీను, సంతోష్, జోన్ ఇంచార్జ్ సిహెచ్ వి రవిశంకర్, ప్రభాకర్, శంకర్రావు, ప్రసాద్, గొర్రెపోటు రమాదేవి, లలితా ప్రసాద్, జోన్ పరిధిలోని సత్య భజన మండలి కన్వీనర్లు, సత్యసాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటల నుంచి విశాఖపట్నం నకు చెందిన బి సురేష్ ఆధ్యాత్మిక ప్రసంగం అందరిని ఆకట్టుకుంది.

## విష్ణు చక్రంలో పూడిక తీత పనులు



సంతబొమ్మాళి, మే 1,మేజర్ న్యూస్:
మండలంలో మూలపేట పంచాయితీ విష్ణు చక్రం గ్రామంలో గురువారం పంచాయతీ సెక్రెటరీ కోట అనిల్ ప్రభాస్ ఆధ్వర్యంలో పూడికి తీత పనులు నిర్వహించారు. సిసి డ్రైన్లు లో పూడికలు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు.అలాగే సీసీ డ్రైన్ లో బ్లీచింగ్ చల్లారు.పంచాయతీ సెక్రెటరీ ప్రజలతో మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## కార్మికుల ప్రాణ త్యాగ ఫలమే ఈ మేడే




కోటబొమ్మాళి, మే 1, మేజర్ న్యూస్: కార్మికుల ప్రాణ త్యాగ ఫలమే ఈ మేడే అని సిఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. గురువారం 139 మేడే సందర్భంగా పెద్ద చెరువు అవరణలో సిఐటియు జెండాని ఆవిష్కరించి ఎగురవేశారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ దశాబ్దాలు కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు వేస్తుందని, దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఈ రోజు కార్మిక చట్టాలను లేబర్ కోర్టుగా మార్చి కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ విధానాన్ని తప్పగా కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్నా మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న పార్టీలను శరణ గీతం పడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా కార్యదర్శి డి. సుధ, సిఐటియు నాయకులు సామ సంజీవరావు, కూన వలసయ్య, బోర శ్రీను సనపల ఆనందం సిహెచ్ వెంకట్రావు, గురువులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్ అభిమాని కి వాసుపల్లి 10,000 ఆర్థిక సాయం

వన్ టౌన్, మేజర్ న్యూస్:మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీరాభిమాని, దక్షిణ బీసీ సెల్ అధ్యక్షుడు బొండదా వెంకటరావు భార్య అనారోగ్య నిమిత్తం అవసరమైన మందుల ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటికి వెళ్లి యూరాలజీ సమస్యతో బాధపడుతున్న వెంకట్రావు భార్య బొండదా సత్యవతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా కల్పించారుఃి. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ నిన్న చందనోత్సవంలో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విషయం తెలుసుకుని భయంతో ప్రభుత్వం పాతిక లక్షలు ప్రకటించిందన్నారు. కానీ ఇవన్నీ ప్రభుత్వ హత్యలుగానే పరిగణిస్తున్నామని, తక్షణమే బాధితులకు కోటి రూపాయలు పరిహారం ఇవ్వకపోతే వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక మిగిలిన రూ. 75 లక్షలు అందిస్తామని జగనన్న ప్రకటించడం గర్వకారణం అన్నారు. కూటమి ప్రభుత్వ తప్పిదాలవలనే నేడు ఏడు ప్రాణాలు బలిగోన్నాయన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు బుద్ది తెచ్చుకొని ప్రజల సంక్షేమ పాలనపై దృష్టి సారించాలని వాసుపల్లి హితవు పలికారు. ప్రజల



పక్షాన ఎప్పుడు వైఎస్ఆర్సిపి అండగా ఉంటుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్, 29వ వార్డ్ ప్రెసిడెంట్ పీతల వాసు, 30వ వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మాణిక్యాలరావు, సౌత్ బూత్ కమిటీ %డ% 39 వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, సౌత్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ బేవార మహేష్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, చింతూకాయల వాసు తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తో పేదలకు భరోసా



మెలియాపుట్టి.. మే 01. మేజర్ న్యూస్...

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల తో పేదలకు భరోసా చేకూరుతుందని మాజీ ఎంపీపీ, టిడిపి నేత సలాన మోహనరావు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసాపించిన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, బసవ పరమేశ్వర రెడ్డి, నల్ల కాంతం మనోజ్, వి.అడివయ్య, ఆర్ సారధి, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ అప్పారావు, వీఆర్వో సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ ను కలసిన దేశం నేత కమలాకర్.




కొత్తూరు మే 01(మేజర్ న్యూస్) కొత్తూరు తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కోప్పల బాలకృష్ణ ను మండల దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డవలస కమలాకరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజా సమస్యలు సానుకూలం గా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానం భూసమస్యలు పై దృష్టి సారించాలని కోరారు.

## సభ్యత్వ నమోదు కార్డులు అందజేత



కోటబొమ్మాళి, మే 1, మేజర్ న్యూస్: కోటబొమ్మాళి మేజరు పంచాయతీ పరిధిలో గల నాయీబ్రాహ్మణుల వీధిలో జిల్లా నాయీబ్రాహ్మణుల సంఘ ఉపాధ్యక్షుడు నౌగావు నాగరాజు గురువారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం తమ అభిమాన నాయకులు కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు,కింజరాపు అచ్చెన్నాయుడులు పిలుపు మేరకు నాగరాజు తమ వీధులో ఉన్న సుమారు 100 మందికి టిడిపి సభ్యత్వ నమోదు చేసింది వారికి ఈ కార్డులను అందజేశారు. దీంతో పలువురు టీడీపీ నాయకులు నాగరాజుకు అభినందించారు.

## కార్మిక హక్కులు కాపాడుకోవాలి




మెలియాపుట్టి.. మే 01... మేజర్ న్యూస్....

మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులు కాపాడుకుందామని సీటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే. సూరయ్య, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి. ప్రసాద్ రావు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గురువారం చేపర సీటీయూ కార్యాలయంలో నిర్వహించారు.సీటీయూ కార్యాలయంలో మేడే జెండ వారు ఆవిష్కరణ చేశారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ రద్దుకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో దారపు దామోదర్, ఉమామహేశ్వరరావు , నిరంజన్,స్వర్ణలత, నారాయణమ్మ ,నారాయణరావు, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు

## ఆ 8 మంది వృద్ధులకు పింఛన్లు ఎక్కడ?

**డిప్యూటీ ఎంపీడీవో ను నిలదీసిన వైకాపా నేతలు, బాదితులు**

**మూడు నెలలుగా పింఛన్లు అందకపోవడంతో బాధితులు ఆవేదన**

కోటబొమ్మాళి, మే 1, మేజర్ న్యూస్: మండలం కమలనాభపురం గ్రామానికి చెందిన 8 మంది దువ్వారపు అప్పన్న, కర్రి లక్ష్మణ, రోణంకి సింహాచలం, గురువెల్లి గోపాలరావు, కూన సుగ్రీవులు, మెజ్జాడ సూర్యనారాయణ, బొడ్డేపల్లి ధర్మారావు, నెయ్యిల లక్ష్మీనారాయణలకు వృద్ధాప్య పింఛన్లు ఎక్కడ అని మండల వైకాపా నేతలు, గ్రామ సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి, మండల వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు సంపతిరావు హేమసుందర్రాజు, మేజరు పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, బాధిత పింఛను దారులతో కలిసి డిప్యూటీ ఎంపీడీవో జే. అనందరావును నిలదీశారు. మూడు నెలలుగా వృద్ధులకు పింఛన్లు అధికారులు అందజేయకపోవడం, గురువారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఇన్చార్జి ఎంపీడీవో జయంత్ ప్రసాద్ లేకపోవడంతో గత నెలలో ఇన్చార్జీ ఎంపీడీవో జయంత్ ప్రసాద్కు అడిగితే అప్పటి ఎంపీడీవో ఫణీంద్రకుమార్ ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి రమేష్ గత నెలలో



పింఛన్లు ఆపివేశారని, అయితే నిలిపివేసిన పింఛన్లపై దర్యాప్తు చేస్తామని ఇన్చార్జి ఎంపీడీవో జయంత్ ప్రసాద్ అన్నారని, కానీ మళ్ళీ ఈ నెలలో కూడా పింఛన్లు మాకు అందివ్వలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద వర్గాలకు చెందిన వృద్ధుల పింఛన్లను మూడు నెలలుగా ఆపివేసి ఇప్పుడు కథలు చెబుతున్నారని సర్పంచ్ ధ్వజమెత్తారు. బాధిత పింఛన్ దారులకు పింఛన్ డబ్బులు ఇచ్చేవరకు న్యాయ పోరాటం చేస్తామని వైఎస్సార్సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, శివారెడ్డి తదితరులు పేర్కొన్నారు.